మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 30 | కర్నూలు | శనివారం 22 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# అన్నిరంగాల్లో విజనరీ నేతలు తయారు కావాలి.. సోల్ సదస్సులో మోదీ



న్యూఢిల్లీ: (శ్రీచక్ర) వివిధ రంగాల్లో మార్పు తెచ్చే విజనరీ నేతలు తయారు కావాలని, స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్ షిప్ ఇందుకు ఎంతో దోహదపడుతుందని తాను ఆశిస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో శుక్రవారంనాడు జరిగిన 'సోల్' లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మాట్లాడుతూ, వికసిత్ భారత్ (అభివృద్ధి భారతం) జర్నీలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ ఇన్‌స్టిట్యూషన్ ప్రారంభించడం ఒక ల్యాండ్‌మార్క్ అవుతుందన్నారు."జాతి నిర్మాణంలో పౌరుల అభివృద్ధి కీలకం. మనకు ప్రతి రంగంలోనూ ఉన్నత స్థాయి నాయకులు కావాలి. ఆ దిశగా మన ప్రయాణంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ కీలకమైన ముందడుగు అవుతుంది" అని మోదీ అన్నారు. గిఫ్ట్ (ఉఎఈ) సిటీ సమీపంలో సోల్ కొత్త క్యాంపస్ త్వరలోనే ప్రారంభమవుతుందని, ఆర్కిటెక్చరల్ అచీవ్‌మెంట్ ఇదొక బెంచ్‌మార్క్ అవుతుందని అన్నారు. ఇందుకు సంబంధించిన మోడల్, ప్లాన్‌ను తనకు చైర్మన్ చూపించారని చెప్పారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనే నాయకత్వం అవసరం ఉందని మోదీ చెప్పారు. యువ నేతలతోనే ఇండియాలో మార్పు సాధ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ప్రధాని గుర్తు చేశారు. వందమంది శక్తివంతులైన యువతీయువకులను తనకు ఇస్తే ఇండియాను మార్చి చూపిస్తానని ఆయన చెప్పేవారని, సరైన నాయకులతో ఇండియా కేవలం ఫ్రీడం పొందడమే కాకుండా గ్లోబల్ లీడర్‌గా కూడా నిలుస్తుందని తాను బలంగా నమ్ముతానని ప్రధాని చెప్పారు.ఇండియా గ్రోత్ గురించి మోదీ వివరిస్తూ 21వ శతాబ్దిలో వికసిత్ భారత్ కోసం ప్రతి ఒక్క భారతీయుడు ఈరోజు అవిశ్రాంతంగా కృషి చేస్తు?న్నారని చెప్పారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ప్రతి రంగంలోనే ఉత్తమ నాయకత్వం అవసరమని, అది కేవలం రాజకీయాలకే పరిమిత కారాదని అన్నారు. వాణిజ్యం, సైన్స్, టెక్నాలజీ, గవర్నెన్స్‌లోనూ అత్యున్నత నాయకత్వం అవసరమని చెప్పారు. ది స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ రేపటి నేతలను రూపొందిస్తుందనే నమ్మకం తనకుందని, ఇందులో కొందరు రాజకీయాల్లోనూ కీలకం కావచ్చని అన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి సాధించింది అంటే సహజంగా అందులోని సహజవనరుల పాత్ర కీలకంగా ఉంటుంది. అంతకంటే ఎక్కువగా మానవవనరుల పాత్ర చాలా ఎక్కువగా ఉ ంటుందిగుజరాత్ ప్రగతిని ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, గుజరాత్, మహారాష్ట్ర విడిపోయినప్పుడు గుజరాత్ ఎలాంటి వనరులు లేకుండా ఎలా అభివృద్ధి చెందుతుందనే ఆందోళన వ్యక్తమయిందని చెప్పారు. గుజరాత్‌లో బొగ్గు లేదు, కీలకమైన సహజవనరులు లేవు, నీళ్లు లేవు, కేవలం ఎడారి, పాకిస్థాన్ సరిహద్దు అని చెప్పేవారని గుర్తు చేశారు. అయితే ఆ రాష్ట్రంలో ఉన్న నాయకుల కారణంగా గుజరాత్ మంచి అభివృద్ధి సాధించిందని, ఎకనామిక్ పవర్‌హౌస్‌గా నిలిచిందని అన్నారు.సోల్ కాంక్లేవ్‌లో భూటాన్ ప్రధాని షేరింగ్ తోబ్గే పాల్గొన్నారు. 'సోల్' అనేది మోదీకి వచ్చిన కళాత్మక ఆలోచన అని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. యువతను శక్తివంతగా రూపొందించడంలో మోదీకి ఉన్న అచంచల విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు. తాను ఒక విద్యార్థిగానే ఇక్కడకు వచ్చానని, ప్రపంచంలోనే గొప్ప నేతగా పేరున్న నరేంద్ర మోదీ నుంచి నాయకత్వ పాఠాలు నేర్చుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి- ఎమ్మెల్యే బీవీ...

**భాదితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ...**

**ఇప్పటివరకు 17 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, మూడు ఎల్ ఓ సి లబ్దిదారులకు అందజేత..**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 21..(శ్రీచక్ర) ఇప్పటివరకు 17 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, మూడు ఎల్ ఓ సి లబ్ధిదారులకు అందజేత..సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బీవీ నివాసంలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.లబ్ధిదారులు నందవరం మండలం టి సోమలగూడ గ్రామానికి చెందిన గుర్రె శ్రీనివాస రెడ్డి 86000 రూపాయలు, నందవరం మండలం మాచాపురం గ్రామానికి చెందిన బి గౌరి 20000 రూపాయలు, పట్టణంలోని మిల్ట్రీ కాలనీ చెందిన బోడ అన్నపూర్ణ 50000 రూపాయలు, పట్టణంలోని గాంధీనగర్ చెందిన ముల్లా రజాక్ 136092 రూపాయలు, నందవరం మండలం పెద్దకొత్తిలి గ్రామానికి చెందిన కె చిన్న వెంకటప్ప 157537 రూపాయలు, పట్టణంలోని తిలక్ నగర్ చెందినశివపురం శ్యామల 220958 రూపాయల,గోనెగండ్ల మండలం కులుమల గ్రామానికి చెందిన చాకలి సాయి కుమార్ 45661 రూపాయలు ,పట్టణంలోని వడ్డె గిరి చెందిన వడ్డే వెంకటేశులు 124253 రూపాయలు వడ్డె గేరి, పట్టణంలోని మాచాని వీధికి చెందిన కమర్తి వీరేశప్ప 37983 రూపాయలు, పట్టణంలోని పంపన్న గౌడ్ కాలనీ చెందిన వల్లపాటి చంద్రమోహన్ రెడ్డి 257293 రూపాయలు, గోనెగండ్ల మండలం బి అగ్రహారానికి చెందిన గుడిసె జయలక్ష్మి 37292 రూపాయలు ,గోనెగండ్ల మండలం పెద్ద మరి వీడు గ్రామానికి చెందిన ఈడిగ పెద్ద ఈరన్న 68002 రూపాయలు పట్టణంలోని చాకలి వీధికి చెందిన చాకలి చైతన్య 109141 రూపాయలు, నందవరం మండలం పెద్దకొత్తిలి గ్రామానికి చెందిన గొల్ల తాయమ్మ 65000 రూపాయలు,నందవరం మండలం పెద్దకొత్తిలి( గంగవరం) గ్రామానికి చెందిన బోయ మల్లమ్మ140343 రూపాయలు, పట్టణంలోని మేకల బజారుకు చెందినకుమ్మరి రంగస్వామి 82006 రూపాయలు గోనెగండ్ల మండలం కున్నూరు గ్రామానికి చెందిన బోయ సోమలింగమ్మ 20000 రూపాయలు పట్టణంలోని తేరు బజార్ కు చెందిన విశ్వబ్రాహ్మణ లలితమ్మ175000 రూపాయల చెక్కులను అందజేశారు. అందులో మొత్తం 18,32,561.00 అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ నరసప్ప,సోమల గూడూరు గ్రామ నాయకులు వెంకట్రామిరెడ్డి చంద్రశేఖర్, పెద్ద మరి వీడు గ్రామ నాయకులు మల్లయ్య నరసింహులు, పట్టణ నాయకులు బందే నవాజ్ తురేగల్ నజీర్ అహ్మద్ రంగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన రేఖా గుప్తా



న్యూఢిల్లీ: ఫిబ్రవరి 21(శ్రీచక్ర) కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న రేఖాగుప్తా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును శుక్రవారంనాడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్‌ను సైతం కలుసుకున్నారు. దీనికిముందు షాలిమార్ భాగ్ నివాసం వద్ద తనను అభినందించేందుకు పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలందరికీ రేఖా గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌ను ఆమోదించినట్టు తెలిపారు. తక్కిన అంశాలను కూడా తదుపరి మంత్రివర్గం సమావేశంలో చర్చిస్తా మని చెప్పారు.రామ్‌లీలా మైదా నంలో గురువారంనాడు జరిగిన కార్యక్రమంలో ఢిల్లీ 9వ ముఖ్య మంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సెనా ఆమె చేత, ఆమె మంత్రివర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. పర్వేష్ వర్మ, ఆశిష్ సూద్, మంజిందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు."గురువారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌ను ఆమోదించాం. స్కీమ్ వివరాలను త్వరలో ప్రజల ముందుకు తెస్తాం.

## ఇది వైఫల్యం చెందిన ప్రభుత్వం..

### కేంద్రంపై రాహుల్‌గాంధీ ఫైర్

న్యూఢిల్లీ: (శ్రీచక్ర) లోక్‌సభ లో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న సర్కారు వైఫల్యం చెందిన సర్కారు అని మండిపడ్డారు. బీజేపీ సర్కారును




గద్దె దించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రజా సంక్షేమమే తమకు ముఖ్యమని, ప్రజల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ఈ ప్రభుత్వం స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులను ప్రైవేటైజ్ చేసిందని మండిపడ్డారు. కేంద్రం తీరుతో డిగ్రీకి విలువ లేకుండా పోయిందని రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగం సాధించి పెట్టలేనప్పుడు ఆ డిగ్రీ ఉండి ఏం లాభమని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. దేశంలో యువతకు ఉద్యోగం రావాలన్న, పేద మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ఇవాళ ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన.. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మాట్లాడారు.

## రీ సర్వే పనులు పకడ్బందీగా చేపట్టండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల , ఫిబ్రవరి 21(శ్రీచక్ర) భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా రీ సర్వే పనుల ప్రక్రియను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల, గ్రామస్థాయి సర్వేయర్లు, వీఆర్వోలను ఆదేశించారు. శుక్రవారం ఉయ్యాలవాడ మండలం ఎస్ కొత్తపల్లి, అల్లూరు గ్రామాలలో జరుగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు రీఫిక్స్ అనంతరం వారం రోజులు ముందస్తుగా రైతులకు నోటీసులు జారీ చేసిన తర్వాతే రీ సర్వే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సర్వే అధికారులను ఆదేశించారు. ఎస్ కొత్తపల్లి గ్రామంలోని రైతుల పొలాల్లో నిర్వహిస్తున్న సర్వే పనుల వివరాలు అడిగి తెలుసుకుంటూ భూముల రికార్డులను, భూ కొలతలను పరిశీలించారు. పొలంలో ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ కొలతల ప్రకారం సర్వే చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 975.45 ఎకరాల విస్తీర్ణానికి గాను 657.64 ఎకరాల సర్వేను ఇప్పటివరకు పూర్తి చేశామని మిగిలిన 315.76 ఎకరాల విస్తీర్ణాన్ని సర్వే చేయాల్సి ఉందని ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు కలెక్టర్ కు నివేదించారు. ఒక్కో గ్రామానికి 7 బ్లాక్‌లుగా విభజించి రోజుకు 20 నుంచి 25 ఎకరాలు సర్వే చేసేలా ప్రణాళిక చేశామన్నారు. మండల సర్వేయర్‌తో పాటు గ్రామ సర్వేయర్లతో రెండు టీమ్‌లుగా ఏర్పాటు చేసి రైతుల సమక్షంలో రోవర్‌తో భూ రీసర్వే చేస్తున్నామని సర్వే ఏడి కలెక్టర్ కు వివరించారు.పెండింగ్ లో ఉన్న 315.76 ఎకరాల విస్తీర్ణ రీ సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీసర్వే అనంతరం రైతుల భూములుకు హద్దులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే వల్ల పొలాల హద్దులను సరిచూసుకోవడమే కాక రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# సంపాదకీయం

## ట్రంప్‌పై నాటో దేశాలు తిరుగుబాటు.

అమెరికాలో ట్రంప్ రాకతో? ప్రపంచ రాజకీయాలు ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా మారాయి. ప్రపంచ పెద్దన్నగా అమెరికాలో ట్రంప్ రాక.. అంతర్జాతీయంగా అనూహ్యమైన మార్పులకు కారణం అయ్యింది. ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్‌ల థ్రెట్ నుండీ.. నాటో సైనిక ఖర్చుల వరకూ యూరప్‌ను ముప్పు తిప్పలు పెట్టడానికి రెడీ అయ్యారు. అసలు ఎన్నికలు గెలవడానికి ముందు నుండే యూరప్‌ను బెదిరించడం మొదలు పెట్టారు ట్రంప్. నాటోకి కేటాయింపులు పెంచని యురోపియన్ దేశాలపై రష్యాను ఉసిగొల్పుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అక్కడ మొదలైన ఈ రెవల్రీ ఇప్పుడు మరింత రాజుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో.. మధ్యవర్తిత్వానికి రెడీ అయిన ట్రంప్.. ఒంటి పోకడతో.. యూరప్ పెత్తనం అవసరంలేదని చెప్పారు. అంతేనా.. అవసరమైతే అభిప్రాయాలు తెలియజేయండి కానీ.. తగుదునమ్మా అని నిర్ణయాలు తీసుకోవద్దూ అంటూ రుబాబు చేశారు ట్రంప్. యూరప్‌తో సంబంధం లేకుండా సౌదీలో రష్యా అధికారులతో మంతనాలు మొదలుపెట్టారు. దీనితో? యురోపియన్ దేశాలు ఈగోపై బాంబ్ వేసినట్లయ్యింది. యూరప్ నాయకుల్లో ఆందోళన పెరిగింది. ఉక్రెయిన్ ఫ్యూచర్ గురించి రష్యాతో చేస్తున్న చర్చలకు అమెరికా తమను ఆహ్వానించకపోవడంతో యూరప్ దేశాలు తీవ్రమైన అసంతృప్తికి గురయ్యారు. దీనికి తోడు? యూరప్‌పై కక్ష్యగట్టిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను "అతి త్వరలో" కలవనున్నానని డొనాల్డ్ ట్రంప్ అనడం.. అదీ, తమ భద్రతా ఆందోళనలను అస్సలు పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై యూరప్ నిప్పులు చెరుగుతోంది. అయితే, అమెరికాకు ఎదురెళ్లడానికి యూరప్ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనేది ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే, ఒత్తిడిలో ఉన్న యూరప్.. తమ రాజకీయ విభేదాలు, దేశీయ ఆర్థిక ఆందోళనలను పక్కనపెట్టి.. భద్రతా వ్యయాన్ని పెంచుతూ.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఒకే తాటి పైకి ముందుకు వస్తాయా అన్నది చర్చనీయాంశమయ్యింది. ఉక్రెయిన్‌కు సాయంగా దళాలను పంపడం సాధ్యమేనా అనే సందేహాలు వస్తున్నాయి. ఉక్రెయిన్ వ్యవహారంలో మొదలైన చర్చల టేబుల్‌పై తమను తాము బలవంతంగా ఉంచుకోవడానికి యురోపియన్ యూనియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయా అనిపిస్తోంది. ఇక, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తీసుకురాడానికి ప్రయత్నిస్తేనే.. బ్రిక్స్ దేశాలపై గుర్రుమన్న డొనాల్డ్ ట్రంప్.. అలాంటిది, యూరప్.. అమెరికాకు ఎదురెళితే.. ట్రంప్ ఏం చేస్తారో అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో.. వచ్చే నాలుగేళ్లూ.. యూరప్ వర్సెస్ ట్రంప్‌లా ప్రపంచ రాజకీయాలు మారాతాయా అనే డౌట్ వస్తోంది. ఇప్పటి వరకూ అమెరికాను అడ్డం పెట్టుకొని రష్యా దగ్గర కాలర్ ఎగరేస్తున్న యూరప్ దేశాలకు ఈ సందర్భం మరింత క్లిష్టంగా మారింది. అమెరికా అధ్యక్షుణ్ని యూరప్‌కు భాగస్వామి అని ఒప్పించడం అత్యవసరంగా మారింది. దానికి ఒక చిన్న అవకాశం కోసం వేచి చూస్తున్న యూరప్‌కు ట్రంప్ తీరు అడ్డంగా మారింది. అందుకే, పారిస్ సమావేశం ద్వారా ట్రంప్‌ను ఎలా తమ వైపుకు తిప్పుకోవాలా అనే ప్లాన్ చేస్తోంది యూరప్. ఇక, డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన రెండు ప్రధాన అంశాలపై యూరప్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఉక్రెయిన్ పోరాటంతో సంబంధం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను నాటో కోసం ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో యూరప్ పైన అమెరికా ఒత్తిడి తెస్తోంది. యూరప్ రక్షణకు అమెరికా ఎందుకు మూల్యం చెల్లించాలని మొదటిసారి అధికారంలో ఉన్నపుడే ట్రంప్ ప్రశ్నించారు. అయితే, రెండోసారి గద్దెనెక్కిన తర్వాత.. ఇప్పుడు కనీసం 5 శాతం నాటోపై కూటమి దేశాలు ఖర్చుచేయాలని అంటున్నారు. అయితే, ఇప్పటి వరకూ నాటో దేశాల రక్షణ ఖర్చును అమెరికా దాదాపు 3.5 శాతం పెడుతుంటే.. రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి. నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు యూరప్‌లోని అనేక దేశాలు నాటో కూటమిలో చేరాయి. అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి. ఇక, ఉక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తర్వాత 2022లో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి. ఇక, రష్యాతో 13 వందల 40 కిలోమీటర్ల పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023లో నాటోలో చేరింది. ఇక, 2024లో స్వీడన్ కూడా చేరింది. అయితే, స్వీడన్ చేరికను మొదట టర్కీ, హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి. స్వీడన్, ఫిన్లాండ్ చేరడం వల్ల 1990 తర్వాత నాటో భారీ విస్తరించినట్లయ్యింది. ఈ రెండు దేశాల నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది. ఇక, ఉక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరడానికి ఆరాటపడుతున్నాయి. ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత.. పలు వివాదస్పద వ్యాఖ్యలతో ప్రపంచమంతా తనవైపు చూసేలా చేసుకున్నారు. ముందు, పనామా, మెక్సికో, కెనడాలను యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చుకుంటామని చెప్పారు. అంత్య కీలక వ్యూహాత్మక ప్రాంతమైన గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటానని కూడా అన్నారు. అయితే, ప్రస్తుతం ఐరోపా దేశమైన డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అంత సులువైన పని కాదు. ఇప్పుడు.. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన డెన్మార్క్, నాటో కూటమిలో సభ్యదేశంగా ఉన్న కెనడాలకు ట్రంప్ అంటే కాలిపోతోంది. కాబట్టి యూరప్‌కు సొంత ముగింపు దశకు చేరుకుందని, ఈ విషయాన్ని యూరప్ దేశాలు అర్థం చేసుకోవాలని ఇటీవల అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యల్ని జెలన్స్కీ మ్యూనిచ్‌లో జరిగిన భద్రత సదస్సుల్లో గుర్తు చేశారు.

# దేశ భాషల్లో ఏ భాషకు లేని గొప్పతనం తెలుగు భాషకు ఉంది

**ఎవరు ఏ స్థాయికి చేరిన మాతృభాషను విస్మరించడం సరికాదు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ**






కర్నూలు, ఫిబ్రవరి 21 (శ్రీచక్ర): దేశ భాషల్లో ఏ భాషకు లేని గొప్పతనం తెలుగు భాషకు ఉందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. మాతృ భాష దినోత్సవం సందర్భంగా ఘంటసాల గాన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ గ్యా స్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ ఘంటసాల గాన కళా సంస్కృతి ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. తెలుగు భాషను విన్నా.. మాట్లాడినా శరీరం పులకరించి పోతుందని ఆయన తెలియజేశారు. చిన్న వయసులోనే నేర్చుకున్న తెలుగు భాష విలువ ఎంతో గొప్పదని, అందులో జ్ఞాపకశక్తి, నేర్చుకునే శక్తి ఎంతో ఇమిడి ఉందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు మాతృభాషను విస్మరించరాదని దాని తరువాతే ఎన్ని భాషలు అయినా నేర్చుకోవచ్చని ఆయన తెలియజేశారు. మాతృభాష అయిన తెలుగు భాషను కాపాడాలని తెలుగు భాషా అభిమానులు ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అని వివరించారు. 1952లో ఈస్ట్ పాకిస్థాన్లో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఈ నేపథ్యాన్ని వివరిస్తూ అప్పట్లో బెంగాల్ ను మాతృభాష చేయాలని కోరడంతో ఉర్దూ ను మాతృభాషగా చేసే ప్రయత్నం చేశారని, దానిని అడ్డుకునే క్రమంలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలుగు వారందరినీ ఒకచోట చేర్చి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు 56 రోజులపాటు ఆవరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారని అలాంటి మహనీయుల త్యాగాలు వృధా కాకూడదని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో తెలుగులో మాట్లాడటం చాలామందికి కష్టంగా మారుతుందని కానీ తెలుగు భాష ప్రాధాన్యతను ఎవరు విస్మరించరాదని కోరారు. తెలుగు భాషలో కుటుంబ బంధాలు, నాగరికత, మన సంస్కృతి సాంప్రదాయాలు ఇమిడి ఉన్నాయని ఆయన తెలియజేశారు .ప్రపంచంలోని అన్ని దేశాలలో తెలుగువారు ఆయా రంగాల్లో రాణించి తెలుగుజాతి గొప్పతనాన్ని చాటుతున్నారని వివరించారు .అంతర్జాతీయ స్థాయిలో ఏ దేశంలో వెళ్ళినా, విమానాశ్రయాల్లో.... నలుగురు తెలుగువారు కలిసిన ప్రతిచోట తెలుగు మాట్లాడుతుంటే ఆ ఆనందం మాటల్లో వర్ణించలేనిదని ఆయన వివరించారు .పుట్టిన తన బిడ్డలను తల్లి పాలు ఇచ్చి పెంచడం ఎంత గొప్ప విషయమో పుట్టిన తర్వాత తెలుగు భాషను నేర్చుకొని దానిని కొనసాగించడం అంతే గొప్ప విషయంగా ప్రతి ఒక్కరూ భావించి తెలుగు భాషను గౌరవించాలని ఆయన సూచించారు. వీలైనంతవరకు ప్రతి ఒక్క తెలుగు వాడు తెలుగులోనే మాట్లాడాలని, సందర్భాన్ని బట్టి ఆయా భాషల్లో మాట్లాడడం చేయాలని తెలిపారు .మాతృభాష పరిరక్షణ కోసం పాటుపడే ప్రతి ఒక్కరికి తన సహకారం అందిస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల గాన కళా సమితి ప్రతినిధులు డాక్టర్ డబ్ల్యూ సీతారాం, చంద్రశేఖర్ కల్కురా, వాసుదేవరావు, ఎలమర్తి రమణయ్య, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 వ తేదీన నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్ -2 సర్వీసెస్ పరీక్షల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**Xజిల్లాలో 30 కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు ఫిబ్రవరి 21 (శ్రీచక్ర): జిల్లాలో ఈనెల 23 వ తేదీన నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీపీఎస్సీ గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షల నిర్వహణ పై లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 30 కేంద్రాలలో 9993 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. పరీక్షల నిర్వహణ ను సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పరీక్షల నిర్వహణకు జాయింట్ కలెక్టర్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ గా వ్యవరిస్తారని తెలిపారు.. ప్రతి అంశాన్ని సూక్ష్మ స్థాయిలో ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. ప్రశ్న పత్రాలను తీసుకు వెళ్లడం, ఆన్సర్ షీట్ లు తీసుకు రావడానికి సంబంధించి జాయింట్ కలెక్టర్, డిఆర్వో, లైజన్ ఆఫీసర్స్ బాధ్యత తీసుకుంటారని, పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ మాత్రం చీఫ్ సూపరింటెండెంట్ లదే బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.. ప్రశ్న పత్రాల ను సెంటర్లకు పోలీస్ సెక్యూరిటీతో క్లోజ్డ్ వాహనాలలో తీసుకొని వెళ్లాలని కలెక్టర్ లై జన్ ఆఫీసర్ లకు సూచించారు.. చీఫ్ సూపరింటెండెంట్ లకు అందచేయాలన్నారు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని లైజన్ ఆఫీసర్లు ఈరోజే విజిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించాలని, అలాగే అభ్యర్థులను నిషేధించిన వస్తువులు తీసుకురాకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు..కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్ షాపులను మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని, పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ఇతర సిబ్బంది వద్ద కూడా ఫోన్ లు ఉండకూడదని కలెక్టర్ ఆదేశించారు..పరీక్షల నిర్వహణ కు సంబంధించి లైజన్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్ లు ఏపీపీఎస్సీ నుండి వచ్చిన ఆదేశాలను, సూచనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 23 వ తేదీ ఉదయం 5.30 గంటలకు కలెక్టరేట్ కు వచ్చి స్ట్రాంగ్ రూం వద్ద నుండి ప్రశ్న పత్రాల ను తీసుకుని వెళ్లాలని లైజన్ ఆఫీసర్ లను ఆదేశించారు.. పరీక్ష కేంద్రాల్లో ఉదయం 8.30 నుండి అభ్యర్థులను లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు..అభ్యర్థులు ఉదయం జరిగే పరీక్షలకు 9.45 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షలకు 2.45 తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించకూడదని జేసీ తెలిపారు.. పోలీస్ సిబ్బంది 8.30 కే కేంద్రాలకు కేంద్రంలోకి వచ్చే అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకుని వెళ్లకుండా చూడాలన్నారు. అర్థగంట ముందుగానే ఓఎంఆర్ షీట్స్ అర గంట ముందుగా పరీక్ష హాల్ లోకి పంపించాలన్నారు.అభ్యర్థులకు నియమ నిబంధనల ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలన్నారు. పరీక్షలకు గైరాజరైన వారి ఓఎంఆర్ సీట్స్ లను కవర్లో ఉంచి సీల్ చేయవలసి ఉంటుందన్నారు. అలాగే అన్ యూజ్డ్ క్వశ్చన్ పేపర్ లను భద్రపరచాలన్నారు..పరీక్షా సమయం పూర్తి అయ్యేంతవరకు అభ్యర్థులను బయటకు పంపకూడదన్నారు..పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులు పరీక్షలు పూర్తి అయ్యేవంతవరకు బయటికి వెళ్లరాదన్నారు. ఎక్కడైనా మాల్ ప్రాక్టీసెస్ జరిగితే వెంటనే పోలీస్ కు సమాచారం ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ అడ్మినిస్ట్రేటివ్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ,డిఆర్ఓ సి.వెంకటనారాయణ మ్మ,కర్నూలు ఆర్డీవో సందీప్, ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ కుమార్ రాజు, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ వి బాబురావు, సెక్షన్ ఆఫీసర్లు బ్రహ్మేశ్వర రావు, కె.సుధాకర్ బాబు, ఏ ఎస్ ఓ లు కెవిఎస్ అనిల్ కుమార్, టి ఆంజనేయులు, ఏ. యోగేష్, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ యాక్ట్ సవరణ బిల్లు - 2025ను వెంటనే రద్దు చేయాలి

**కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం డిమాండ్**




కర్నూలు లీగల్, ఫిబ్రవరి 21 (శ్రీచక్ర): కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్స్ యాక్ట్ సవరణ బిల్లు - 2025ను వెంటనే రద్దు చేయాలి కర్నూల్ జిల్లా న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించి, అడ్వకేట్స్ యాక్ట్ సవరణ బిల్లు 2025ను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యదర్శి రవి కాంత్ ప్రసాద్ మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర బార్ కౌన్సిల్‌ల స్వయంప్రతిపత్తి మరియు స్వాతంత్ర్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి అన్నారు. ఈ సవరణలతో న్యాయ వృత్తి మరియు వాటి ప్రాతినిధ్య సంస్థలు బలహీనపడి ప్రభుత్వం చేతుల్లో కీలుబొమ్మలుగా మారతాయి అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నిత్యజీవరాజు, న్యాయవాదులు జయరాజు, ఎం.సుబ్బయ్య, నాగప్ప, ఆర్.నరసింహ, మహేష్, ఎ.ప్రభాకర్ రెడ్డి,నాగేంద్ర యాదవ్,చంద్రుడురవిరాజు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన పీఠం సందర్శించిన రాష్ట్రీయ సేవా సంవర్దన సమితి అధ్యక్షులు గోకరాజు గంగరాజు



కర్నూలు, ఫిబ్రవరి 21(శ్రీచక్ర): విశ్వ హిందూ పరిషత్ సేవా ప్రకల్పమైన విజ్ఞాన పీఠం (అరక్షిత శిశుమందిరం)ను విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ ఉపాధ్యక్షులు, అఖిల భారతీయ సేవా విభాగమైన రాష్ట్రీయ సేవా సంవర్ధన సమితి అధ్యక్షులు,మాజీ పార్లమెంటు సభ్యులైన గోకరాజు గంగరాజు శుక్రవారం సందర్శించారు. అనంతరం విద్యార్థులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సేవాహీ పరమోధర్మః అన్న ఆర్యోక్తి ప్రకారం గౌరవనీయులు, అత్యంత క్రమశిక్షణ గల వ్యక్తి కీ.శే. గుణంపల్లి పుల్లారెడ్డి గారు 1971లో ప్రారంభించి ఇప్పటికీ, రాబోయే రోజుల్లో కూడా వేలాది మంది పిల్లలకు విద్యతో పాటు సంస్కారం,భారతీయత పట్ల అవగాహన కలిగించేలా విద్యాబోధన ఇక్కడ జరిగేలా ఇక్కడ నిర్మించి ఇచ్చిన వారి దాతృత్వం అపూర్వమని, వారి తదనంతరం వారి కుటుంబీకులు ఈ అరక్షిత శిశు మందిరం కొనసాగించడం గొప్ప విషయమని కొనియాడారు. విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ గోకరాజు గంగరాజు మోట్టమోదటిసారిగా మన దక్షిణాంధ్ర ప్రదేశ్ కు వచ్చారనీ రాష్ట్రీయ సేవా సంవర్ధనం అధ్యక్షులుగా ఈ విజ్ఞాన పీఠం ను సందర్శించారనీ, వారికి మా హార్దిక ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అనంతరం గోకరాజు గంగరాజుని సాయిరెడ్డి, జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ సుబ్బారెడ్డిలు శాలువా, జ్ఞాపికతో సతకరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షులు, విజ్ఞాన పీఠం ప్రధానాచార్యులు మాళిగి వ్యాసరాజ్, ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర బజరంగ్ దళ్ కన్వీనర్ సందీప్, విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్, మాణిక్యరెడ్డి, రామిరెడ్డి ,సుదర్శన్ రావు, శ్రీనివాసులు, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు

**మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ రవీంద్ర బాబు**

**19వ వార్డులో రూ.64.98 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



కల్లూరు, ఫిబ్రవరి 21(శ్రీచక్ర): నగరంలో ప్రణాళికబద్ధంగా కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ బి.వై. రామయ్య, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం 19వ వార్డు జోహరపురం రహదారిన రూ.50 లక్షలతో డిస్పోసల్ డ్రైనేజీ నిర్మాణానికి, రాంప్రియ నగర్‌లోని పార్కు స్థలానికి రూ.5 లక్షలతో ఆర్‌సిసి ప్లాంక్స్ ప్రహరీ నిర్మాణానికి, వెంకటాద్రి నగర్ నందు రూ.9.98 లక్షలతో సిసి డ్రైన్, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పకడ్బందీగా 'పీ4' సర్వే

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు వెల్లడి**

**రెండు రోజుల్లో 14.69 శాతం సర్వే పూర్తి**



కర్నూలు, ఫిబ్రవరి 21(శ్రీచక్ర): రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, పబ్లిక్ – ప్రైవేటు – పీపుల్స్ – పార్ట్నర్షిప్ (పీ4) సర్వేను, నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని 133 సచివాలయ పరిధిలో 82,628 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉందని, శుక్రవారం సాయంత్రం నాటికి 14.69 శాతం, 12,142 కుటుంబాల సర్వే పూర్తి అయిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్–2047 కార్యక్రమంలో భాగంగా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 సర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల ఇంటి వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చి, కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యులు, సంపాదన, విద్య, వృత్తి, భూములు, సాంకేతిక పరికరాలు, విద్యుత్తు సౌకర్యం, గ్యాస్ కనెక్షన్, శుద్ధజల వినియోగం, బ్యాంకు ఖాతా, ఖర్చులు, అద్దె, ఆరోగ్యం, గత ఏడాది ప్రభుత్వం నుంచి పొందిన సంక్షేమ పథకాలు, వంటి వివరాలను సేకరించి, పీ4 యాప్‌లో నమోదు చేస్తారన్నారు. వాటి ఆధారంగానే సమాజంలో అట్టడుగున ఉన్న 20% మందికి, ఆర్థికంగా బలంగా ఉన్న 10 శాతం మంది చేయూతనిచ్చే కార్యక్రమం అమలు జరుగుతుందని, కావున వాస్తవ సమాచారాన్నే సచివాలయ సిబ్బందికి ప్రజలు అందించాలని కమిషనర్ కోరారు.

## ఈ నెల 23 న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతింపబడవు

**ఉ.10గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పేపర్-1**
**మధ్యాహ్నం 3గం.ల నుండి సా.5.30 గం.ల వరకు పేపర్-2**
**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

కర్నూలు, ఫిబ్రవరి 21 (శ్రీచక్ర): ఈ నెల 23 న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ -2 మెయిన్స్ రాత పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతింపబడవని జాయింట్ కలెక్టర్ మరియు గ్రూప్- ఎఎ పరీక్షల కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డా.బి.నవ్య,శుక్రవారం నాడు ఒక ప్రకటన ద్వారా అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, టాబ్లెట్స్, ఐ ప్యాడ్స్,స్మార్ట్ వాచ్, డిజిటల్ వాచ్, కాల్కులేటర్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఏవీ తీసుకురాకూడదని జేసీ విజ్ఞప్తి చేశారు. అనలాగ్ వాచ్ లు మాత్రమే అనుమతించబడతాయన్నారు. అభ్యర్థులు గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను కచ్చితంగా తీసుకురావాలని తెలిపారు. హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ ఫోటో ఐడి కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్ వంటివి) ను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈనెల 23 వ తేదీన ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలకు సంబంధించి ఉ.10గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3గం.ల నుండి సా.5.30 గం.ల వరకు పేపర్-2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు ఉదయం జరిగే పరీక్షలకు 9.45 గంటల లోపు మధ్యాహ్నం జరిగే పరీక్షలకి 2.45 గంటల లోపు హాజరు కావాలని జేసీ తెలిపారు. శారీరక వైకల్యం ఉన్నవారికి స్క్రైబ్ సౌకర్యం ఉందని, అందుకు సంబంధించి ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ లేదా సివిల్ సర్జన్ లేదా మెడికల్ సూపరిండెంట్ నుండి పొందిన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని జేసీ తెలిపారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సందేహాలు ఉంటే 08518-277305 నంబరుకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ నంబర్ ఉదయం 10 గంటలనుండి



సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని జాయింట్ కలెక్టర్ సూచించారు

# వలసలు వెళ్లకుండా పనులు కల్పించండి

**పనులు కల్పించకపోతే చర్యలు తప్పవు**
**గ్రామాలకు వెళ్లి పనులకు వచ్చేలా అవగాహన కల్పించండి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, ఫిబ్రవరి 21 (శ్రీచక్ర): వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని, పనులు కల్పించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఉదయం ఉపాధి హామీ పథకం అమలు, హౌసింగ్ అంశాలపై ఏపిడి లు, ఎంపీడీఓ లు, ఏపివో లు, హౌసింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పనుల కోసం కూలీలు వలస వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లు, సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోతే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఒక వైపు వలసలు వెళుతుంటే జాతరలు, ఉత్సవాలు అని కారణాలు వెతుక్కుంటే అంగీకరించను అని కలెక్టర్ హెచ్చరించారు. రోజుకు లక్ష మందికి పనులు కల్పించే లక్ష్యంతో పని చేయాలన్నారు..ప్రతి గ్రామ పంచాయతీ లో పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ పంచాయతీలో అయినా పనులు జరగకపోతే వాటి వివరాలను ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. ఉపాధి పనులు కల్పించనందున వలసలు వెళుతున్నారని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, పనులు కల్పించకపోవడం వల్ల వలసలు వెళితే ఎంపీడీవో, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామాలకు వెళ్లి పనులకు వచ్చేలా అవగాహన కల్పించాలని ఏపిడి లు, ఎంపీడీఓ లు, ఏపివో లను ఆదేశించారు. గ్రామాల పర్యటన వివరాలతో వీరు టూర్ డైరీ లను కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు కల్పించడంలో సి.బెలగల్, వెల్దుర్తి, పత్తికొండ, ఎమ్మిగనూరు, దేవనకొండ, ఆదోని, తుగ్గలి, పెద్దకడబూరు, నందవరం, ఓర్వకల్లు, కౌతాళం, కోడుమూరు మండలాలు వెనుకబడ్డాయన్నారు. సంబంధిత మండలాల ఎంపిడిఓలు, ఏపివో లతో మాట్లాడుతూ ఫిబ్రవరి నెల చివరికి వచ్చినప్పటికీ కూడా ఇంకా 60 శాతం మాత్రమే పనులు కల్పించడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..రోజు




వారీ, వారపు లక్ష్యాల సాధనలో వెనుకబడిన సందర్భంగా పెద్ద కడుబూరు ఎంపిడిఓ, కౌతాళం ఏపీఓ కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. నందవరం, కోసిగి, కర్నూలు, కృష్ణగిరి, ఓర్వకల్లు, కౌతాళం, ఎమ్మిగనూరు, కల్లూరు మండలాల్లో జిల్లా యావరేజ్ కంటే తక్కువగా పనులు కల్పించారని, పురోగతి చూపించాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు.. ఆదోని మండలం ఇప్పటి వరకు 75 శాతం మాత్రమే పనులు కల్పించారని, అన్ని అంశాలలోనూ ఈ మండలం వెనుకబడి ఉందని కలెక్టర్ ఎంపిడిఓ ను ప్రశ్నించారు. ఆదోని మండలానికి సంబంధించి ఫీల్డ్ కి వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు..మస్టర్ అప్డేషన్ లో కూడా పత్తికొండ, ఆస్పరి, ఓర్వకల్లు, మంత్రాలయం వెనుకబడి ఉన్నాయని, వీరి నుండి వివరణ కోరాలని, ఈ అంశంపై తనిఖీ చేసి నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు.ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిదినాలు కల్పించాలని చెప్పమని, అయినప్పటికీ ఈ అంశంలో వెనుకబడి ఉన్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 75 కంటే ఎక్కువ పని దినాలు కల్పించిన వారి పై దృష్టి పెట్టి, 100 రోజులు పని దినాలు కల్పించిన వారి సంఖ్య పెరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గోకులం నిర్మాణాల్లో పురోగతి బాగానే ఉందన్నారు.. కేవలం 30 రోజులు మాత్రమే ఉన్నాయని, పెండింగ్లో ఉన్న గోకులం లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎమ్మిగనూరు, కర్నూలు క్లస్టర్ లలో గోకులం నిర్మాణాల పురోగతి బాగుందన్నారు.. సోక్ పిట్ లు 3 వేలు శాంక్షన్ చేస్తే కేవలం 270 మాత్రమే పూర్తి చేయడమేంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పత్తికొండ, దేవనకొండ, గూడూరు, మంత్రాలయం, కౌతాళం, కోడుమూరు, సి బెలగల్ మండలాల్లో ఒకటి కూడా పూర్తి చేయలేదని, ఈ అంశంలో పురోగతి సాధించాలని కలెక్టర్ సంబంధిత మండలాల అధికారులను ఆదేశించారు. అలాగే ఫామ్ పాండ్ ల నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి జనవరి నుండి ఇప్పటివరకు హౌసింగ్ నిర్మాణాల్లో పురోగతి బాగా సాధించామన్నారు..ఇళ్ళ నిర్మాణంలో 4200 లక్ష్యానికి 1900 ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. ఆదోని సబ్ డివిజన్ లో ఇళ్ళ నిర్మాణంలో పురోగతి బాగా సాధించారని, మిగిలిన సబ్ డివిజన్ లలో కూడా ఇదే విధంగా పురోగతి సాధించాలన్నారు.. కోడుమూరు, కర్నూలు, ఆలూరు, నందవరం, హోళగుంద, గూడూరు, ఆదోని, గోనెగండ్ల తదితర మండలాల్లో ఇళ్ళ నిర్మాణంలో పురోగతి చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి పొసెషన్ సర్టిఫికెట్లు, క్యాస్ట్ సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్ తహశీల్దార్ లను ఆదేశించారు.. రాష్ట్ర ప్రభుత్వం రూరల్ లో 3 సెంట్లు, అర్బన్ లో 2 సెంట్ల స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయన్నారు..హౌస్ సైట్స్ రీ వెరిఫికేషన్, లబ్ధిదారుల గుర్తింపుపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీఓ లను ఆదేశించారు.. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డ్వామా పిడి వెంకట రమణయ్య, హౌసింగ్ పిడి అజయ్ కుమార్, మండల స్పెషల్ అధికార్లు, ఎంపిడిఓ లు,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు..

## వలసలు వెళ్లకండి.. ఉపాధి కల్పిస్తాం -ఏపిఓ తిమ్మారెడ్డి



మంత్రాలయం,ఫిబ్రవరి21(శ్రీచక్ర):మంత్రాలయంమండలం లోని ప్రజలు వలసలు వెళ్లకండి ఉపాధి కల్పిస్తామని ఉపాధి పనులను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ తిమ్మారెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసలు వెళ్లకుండా ఉపాధి పథకం ద్వారా కల్పించే 100రోజులపనిదినాలనుఅందరూ వినియోగించుకోవాలని ,ఉపాధి అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం ఉపాధి పనులు చేసుకుంటే మీ స్వంత ఊరిలోనే రోజుకు రూ. 300 లు వేతనం వస్తుందని.పిల్లల చదువులు,భవిష్యత్తు కు నష్టం కలిగించవద్దన్నారు. పనులు కావలసిన వారందరికీ ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిఏరేణుక,ఏఫ్ఏలు,ఉపాధికూలీలు పాల్గొన్నారు.

# అంబులెన్స్ కాదు.. ఇది పిల్లలకు ప్రాణదాత

**నియోనాటల్ ఐసీయూ అంబులెన్సును ప్రారంభించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**
**కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇంక్యుబేటర్‌తో కూడిన ప్రత్యేక అంబులెన్సు**
**రాయలసీమలో తొలిసారి.. ఎక్కడినుంచైనా నవజాత శిశువులను తరలించగలం**
**కన్సల్టెంట్ నియోనాటాలజిస్టు డాక్టర్ హెచ్ఏ నవీద్**






కర్నూలు, ఫిబ్రవరి 21 (శ్రీచక్ర): నవజాత శిశువులకు ఏమైనా తీవ్రమైన సమస్యలు వచ్చి, వారిని పెద్ద ఆస్పత్రికి తరలించాల్సి వచ్చినప్పుడు అంబులెన్సులో తగిన సదుపాయాలు లేక చాలా ఇబ్బంది అవుతుందని, అలాంటి పిల్లలందరికీ ప్రాణదాత లాంటి ఒక సరికొత్త అంబులెన్సును కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ప్రారంభించడం ఒక నవశకమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. కర్నూలులోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చిన అత్యంత అధునాతనమైన నియోనాటల్ అంబులెన్సు సర్వీసులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాయలసీమ పరిధిలోని ఎక్కడైనా పుట్టిన పిల్లలకు తీవ్ర సమస్యలుంటే వారిని ఇంక్యుబేటర్‌లో పెట్టడం, అవసరమైతే మరింత అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ అత్యంత సురక్షితంగా పెద్ద స్థాయి ఆస్పత్రులకు తరలించడం దీనివల్ల సాధ్యమవుతుందని చెప్పారు. ఇలాంటి సేవలు అందిస్తున్నందుకు కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యులను, సిబ్బందిని, యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ హెచ్ఏ నవీద్ మాట్లాడుతూ నవజాత శిశువులలో కొంతమందికి తీవ్రమైన అనారోగ్యం ఏర్పడుతుందని, అలాంటి సందర్భాలు ఎంత మారుమూల ప్రాంతంలో తలెత్తినా వాళ్లను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పెద్ద ఆస్పత్రులకు తీసుకురావడానికి ఈ అత్యాధునిక అంబులెన్సు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఇందులో అత్యంత అధునాతనమైన ఇంక్యుబేటర్, వెంటిలేటర్, ఆక్సిజన్ లాంటి సదుపాయాలు ఉన్నాయని వివరించారు. అవసరమైతే ఎలాంటి ఇంజెక్షన్లు ఇవ్వాలన్నా కూడా ఇందులో సిద్ధంగా ఉంటాయని, అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లల ప్రాణాలను కాపాడుతూ తీసుకురాగలరని తెలిపారు. ఇంతకుముందు పెద్దలకు మాత్రమే పోర్టబుల్ వెంటిలేటర్‌తో కూడిన అంబులెన్సులు ఉండేవని, పిల్లలకు ఇలాంటి సమగ్ర సదుపాయాలతో కూడిన అంబులెన్సు ఏర్పాటుచేయడం రాయలసీమలో ఇదే తొలిసారని ఆయన అన్నారు. ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ సేపూరి మాట్లాడుతూ కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు అత్యాధునిక వైద్య సదుపాయాలను రోగులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అందులో భాగంగానే ఇప్పుడు ఈ అధునాతనమైన అంబులెన్సును ప్రవేశపెట్టామని అన్నారు. రాయలసీమ వాసులకు ఇది ఒక వరం లాంటిదని, దీనివల్ల ఇక నవజాత శిశువులను తరలించాల్సి వస్తే ఏమాత్రం ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. నెలలు నిండకముందే పుట్టే పిల్లల్లో అనేక సమస్యలు వస్తాయని, అలాంటప్పుడు వారిని పెద్ద ఆస్పత్రులకు తరలించాల్సి వస్తే ఇలాంటి అంబులెన్సులు ఉండడం చాలా అవసరమని తెలిపారు. ఇప్పుడు ఇది అందుబాటులో ఉండడంతో నవజాత శిశవుల తల్లిదండ్రులు భరోసాగా ఉండవచ్చని అన్నారు. ఇది పిల్లలకు, నవజాత శిశువులకు, గర్భిణులకు కూడా ఉపయుక్తంగా ఉంటుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పిడియాట్రిక్ డాక్టర్లు డాక్టర్ జి. సుధాకర్, డాక్టర్ రఫిక్, డాక్టర్ గోవర్దన్, డాక్టర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంఘంలో ఇద్దరు మంత్రులు ఎంపీ పర్యటన



సంగం ఫిబ్రవరి.21. (శ్రీ చక్ర.).సంగం పట్టణ పరిధిలోని శనివారం రాష్ట్ర మంత్రులు ఇద్దరు జిల్లా ఎంపీ ఒకరు పర్యటిస్తున్నారని సంఘం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కర్ణాటక రవీంద్రారెడ్డి శ్రీనివాసులు యాదవ్ మరికొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్. నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంఘంలో పర్యటించి రైతులతో ముఖాముఖి వివరాలడిగి తెలుసుకోవడం జరుగుతుంది అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని మంత్రులు ఎంపీ పర్యటన విజయవంతం చేయాలని నాయకులు కోరారు. సంఘంలో ఇందులో భాగంగా సొసైటీ నూతన భవనాన్ని ప్రారంభిస్తారని వారు తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించటం జరుగుతుందని నాయకులు తెలిపారు. అక్కడకొచ్చిన రైతులతో మంత్రులు మాట్లాడి రైతులకు ఉన్నటువంటి అనేక పథకాల గురించి వివరిస్తారని సందర్భంగా తెలుగుదేశంపార్టీనాయకులుతెలిపారుఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు షేక్ బాబు. జెండా దిబ్బ తెలుగుదేశం పార్టీ నాయకులు నరేష్ నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పథకాల అమలుకు వేగవంతమైన చర్యలు తీసుకోండి: చైర్మన్ లంక దినకర్

శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, ఫిబ్రవరి 21భారత ప్రధాని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కలలు కంటున్న వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన లో భాగంగా వివిధ పథకాల అమలుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం నగరంలోని జెడ్పి సమావేశం హాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ తో కలసి సమీక్షించారు. భారతదేశాన్ని విశ్వగురు గా తీర్చిదిద్దే క్రమంలో అమలు చేయాల్సిన విధానాలు, వాటి ద్వారా భవిష్యత్ లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ కేంద్ర ప్రభుత్వనీ ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. అనంతరం 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఆనంద్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీపథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, జల్ జీవన్ మిషన్ అమలు తీరు , అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు , గ్రామీణసడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎంఆవాసయోజన, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను ఎలక్ట్రానిక్ హబ్ గా , వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి ప్రణాళికలు రచించడం, జిల్లాలో పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమీక్ష





చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ పథకాలకు మంజూరవుతున్న నిధులు అర్హులైన అందరికీ అందాలన్నారు. గత ప్రభుత్వంలో జల జీవన మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పూర్తయిన ఇళ్లలో కూడా లబ్ధిదారులు చేరలేదన్నారు. అలాగే అమృత్ పథకం వినియోగంలో కూడా నిధులు ఖర్చు పెట్టలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు కేంద్ర నిధుల కోసం తీవ్ర కృషి సల్పుతున్నారని, ఆయా పథకాలను మెరుగైన రీతిలో లబ్ధిదారులకు అందించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్టులు జిల్లాకే కాకుండా సమీప కడప, అన్నమయ్య జిల్లాలకు నీటి వనరులను అందించే సౌలభ్యం ఉన్నవని తెలిపారు. అదేవిధంగా పి ఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంటిని విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలనే ఉద్దేశంతో తయారు చేశారని, ఇందుకోసం విద్యుత్తు, సెర్ప్, మెప్మా, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్ణీత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తి పెంచడం, ఆవులు , గేదెలను సబ్సిడీ పైన రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామీణులకు అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. అలాగే జిల్లాలో కృష్ణపట్నం పోర్ట్, పూర్తి కావస్తున్న రామాయపట్నం పోర్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు కు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకుని వికసిత భారత్ కు బాటలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలపై ఆర్డీవోలు ఎమ్మార్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించిన సిసోడియా

**అర్జీ దారులను కార్యాలయాలు చుట్టూ తిప్పుకోవద్దు**

**అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాత మాత్రమే డిస్పోస్ చేయండి**

**అర్జీదారుల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించండి**

**రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్ సిసోడియా**

శ్రీ చక్ర ప్రతినిధి నెల్లూర ఫిబ్రవరి 21 రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్ సిసోడియా రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పిజిఆర్ఎస్ ,రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, భూ ఆక్రమణలు, భూ సంబంధిత కోర్టు కేసులు తదితర అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు ,తాసిల్దార్లతో సమీక్ష చేశారు. ఈ సమీక్ష సమావేశంలో సిసోడియా మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాత మాత్రమే డిస్పోస్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు .సమస్యలతో వచ్చే అర్జీదారులను వెయిట్ చేయించకుండా వారి పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించటం ఉద్యోగుల ముఖ్యమైన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. రీసర్వే చేసిన భూముల కొలతలతో చిన్న చిన్న తేడాలుంటే రైతులను పిలిపించి నచ్చజెప్పి వీలు ఉన్నంతవరకు పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. భూములు ఆక్రమణ గురైతే ఆక్రమణలు తొలగించి మరల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను ఇబ్బందులు





పెట్టకుండా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు సకాలంలో అందించాలన్నారు. చుక్కల భూముల విషయంలో ప్రత్యేక డ్రైవ్ పెట్టాలని సూచించారు. రెవెన్యూ రికార్డులన్నీ డిజిటలైజేషన్ చేయాలన్నారు. కోర్టు కేసులను తేలికగా తీసుకోకుండా వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కౌంటర్ అఫిడవిట్లు ఫైల్ చేయాలన్నారు. నెల్లూరు జిల్లా తీర ప్రాంతంలో ఉంది కాబట్టి ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, కమ్యూనికేషన్ ప్లాన్ పక్కాగా రూపొందించుకోవాలని ఉన్నారు. జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాల ప్రకారం సమస్యలు పరిష్కారం నాణ్యతగా ఉండేటట్లు చూస్తామని ,అఫిడవిట్ల ఫైల్ చేయడంలో జాప్యం లేకుండా ఆర్డీవో తాసిల్దారులకు ఆదేశాలు ఇస్తామని లీగల్ సెల్ ఏర్పాటు చేసి కేసుల సత్వర పరిష్కారం చర్యలు తీసుకుంటామని ప్రధాన కార్యదర్శి జెసి వివరించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్,సూర్యతేజ,సబ్ కలెక్టర్ శ్రీ పూజ,డి ఆర్ ఓ జె .ఉదయ భాస్కర రావు,కావలి,ఆత్మకూరు ఆర్ డి ఓ లు జిల్లా సర్వే అధికారి,తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో మంత్రి నాదేండ్ల మనోహర్ కు ఘన స్వాగతం





శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు ఫిబ్రవరి 21 రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడ వందే భారత్ ఎక్స్ ప్రెస్ లో సాయంత్రం నెల్లూరు రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. నాదెండ్ల మనోహర్ కి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి, డి.ఎస్.పి లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, అభిమానులు అధికారులు, పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి రోడ్డు మార్గమున ఆర్ అండ్ బి అతిథి గృహమునకు చేరుకున్నారు.

## కోట లో ఘనంగా మాతృభాష దినోత్సవం వేడుకలు

కోట ఫిబ్రవరి 21 (శ్రీచక్ర) : కోట మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా మాతృ భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు చిత్రలేఖన, చేతిరాత,పద్యాలు,కవితలు తదితర పోటీలు నిర్వహించి గెలుపొందినవిద్యార్థులకుబహుమతులుఅందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి దారా. మస్తానయ్య హాజరయ్యారు.అనంతరం స్థానిక ఎమ్ ఈ ఓ డి.మస్తానయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ మాతృభాష ఏదైనా అది తల్లితో సమానమని మనం తల్లికి ఎంత గౌరవం ఇస్తామో మాతృభాషకు కూడా అంతే గౌరవం ఇవ్వాలనిఅన్నారు. మాతృభాష మీద పట్టు ఉన్న వ్యక్తి ఏ భాషనైనా సులభంగా నేర్చుకోగలడని పేర్కొన్నారు.అదేవిధంగా కన్న తల్లిని మించినదైవంతెలుగుమించినభాష మరొకటి లేదని అన్నారు.ప్రతి ఒక్కరూ తెలుగువాడిగా పుట్టినందుకు గర్వ పడాలని మాతృభాష అందరికీ ఉగ్గుపాలవంటిదనిఅన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యాయులు గాయత్రి, విద్యార్థులు పాల్గొన్నారు





# ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం పెంచలకోన క్షేత్రం అభివృద్ధి

**మే నెలలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

శ్రీ చక్ర ప్రతినిధి పెంచలకోన, ఫిబ్రవరి 21ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఉదయం పెంచలకోన క్షేత్రాన్ని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తో కలిసి మంత్రి సందర్శించారు.వేద పండితులు, ఆలయ అధికారులు మంత్రి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవారు, ఆంజనేయ స్వామిని మంత్రి, ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించామని, త్వరలోనే ఆమోదింప చేసి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు



చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయి ఉన్నాయని, త్వరలోనే టీటీడీ వారితో సంప్రదించి ఈ పనులను కూడా మొదలు పెడతామని చెప్పారు. మే నెలలో జరగనున్న పెంచలకోన బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భక్తులందరికీ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి గదులు, దర్శన ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వం, దాతలు, భక్తుల సహాయ



సహకారాలతో పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి పెద్దపేట వేస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ కనిపిస్తుందన్నారు. అన్ని ఆలయాల్లో కూడా ఆగమ శాస్త్రాల మేరకు వేద పండితుల సూచనల మేరకు భగవంతుని కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.పురాతన ఆలయాలను ఒక్కొక్కటిగా ప్రక్షాళన చేస్తూ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, కేశవ్ చౌదరి, అశోక్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఈవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో అందజేస్తున్న సేవలు,పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది.- జిల్లా కలెక్టర్ సి నాగరాణి

భీమవరం ఫిబ్రవరి 21( శ్రీ చక్ర )ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో అందజేస్తున్న సేవలు, పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలకు పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.×జిల్లాలో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయని. వీటిలో వైద్యులు, పారమెడికల్ సిబ్బంది సేవలందిస్తున్నారన్నారు. అలాగే వీరితోపాటు ప్రతి ఆరోగ్య కేంద్రములో ముగ్గురు స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ల్యాబ్ టెస్టు లు, పార్మసీ, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ మొదలగు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రోగులకు ప్రాథమిక స్థాయిలో అవసరమయ్యే అన్ని రకాల మందులు, రక్త పరీక్షలు ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణి స్త్రీలకు వైద్య సేవలు, టీకాలు, సాధారణ ప్రసవాలు నిర్వహించడం, బాలింత సేవలతో పాటు అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 16 సంవత్సరాలు వరకు వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు కూడా జరుగుచున్నాయన్నారు. కుక్క, పాము కాటుకు వ్యాక్సిన్ లు, టి.బి వ్యాధి గ్రస్థులకు మందులతో పాటు పోషకాహారం కొరకు






నెలకు రూ.1000/- లు చొప్పున ఆరు నెలలు వరకు ఆర్ధిక సహాయం, లేప్రసి వ్యాధిగ్రస్థులకు చికిత్స చేసి గ్రామాలలో సంక్రమిత, అసంక్రమిత, అంటువ్యాధులను తొలి దశలోనే గుర్తించి చికిత్సలు అందించుట కొరకు వైద్య సిబ్బందితో సర్వేలు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఆరోగ్య కేంద్రాలలో లభించు సేవలు, పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలు, అత్యుత్తమ సేవలు అంధించడంలో మెరుగైన ప్రదర్శనల వల్ల జనవరి నెలలో రాష్ట్రంలోనే పశ్చిమ గోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలోని వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని అభినందించారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రతి నెల ఇంకా మెరుగైన సేవలు అందిస్తూ ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచిత వైద్య సేవలు పొందేందుకు కృషి చేయాలని అన్నారు.

# ఇంటి నిర్మాణ బకాయిలను తక్షణం విడుదల చెయ్యాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి జె. ఎన్.వి. గోపాలన్ డిమాండ్.**




భీమవరం ఫిబ్రవరి 21 (శ్రీ చక్ర ) శుక్రవారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జే. ఎన్.వి గోపాలన్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయంలో ఇళ్ళులు కట్టుకున్న పేదలకు ప్రభుత్వం విడుదల చెయ్యాల్సిన బకాయిలను ఇంత వరకు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. కోట్ల రూపాయలు నిలిచిపోవడం వలన అప్పులు చేసి కట్టిన ఇళ్లకు నేటికీ బ్యాంకు వడ్డీలు, ప్రైవేటు వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో కనీసం వారిని పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అయినా విముక్తి ఉంటుందని భావించిన పేదలకు టీడీపీ ప్రభుత్వం నిరాశనే మిగిల్చుతుందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన క్రింద నిర్మించిన ఇళ్ళకు ఇంటి నిర్మాణ బకాయిలు వలన అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం ఆ బకాయిలను విడుదల చెయ్యాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేత గోపాలన్, కౌరు పెద్దిరాజు, బి వాసుదేవరావు, పివి ప్రతాప్, కర్రీ నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జక్కం శెట్టి సత్యనారాయణ, ముచ్చర్ల త్రిమూర్తులు, ఏ అజయ్ కుమారి మరియు తదితరులు పాల్గొన్నారు.

# టేలెంట్ టెస్ట్ లో సన్ షైన్ స్కూలు విద్యార్థికి జిల్లా ఫస్ట్ ర్యాంక్....!

**మంత్రి తుమ్మల,సినీ నటుడు రావు రమేష్ ,చేతుల మీదుగా అవార్డు ప్రధానం**

**అవార్డు గ్రహీతకు పలువురు అభినందనలు**



రామచంద్రపురం, ఫిబ్రవరి 21(శ్రీచక్ర)శ్రీ సి.వి.రామన్ యంగ్ జీనియస్ స్టేట్ టాలెంట్ టెస్ట్లో రామచంద్రపురం పట్టణంలో గల సన్ షైన్ స్కూల్లో అరవ తరగతి చదువుతున్న పీతల మనోహర్ జిల్లా స్థాయిలో ప్రథమస్థానం, రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకును కైవసం చేసుకున్నాడు . ప్రతి సంవత్సరం ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రతిష్మాత్మకంగా నిర్వహించే శ్రీ సి.వి.రామన్ యంగ్ జీనియస్ ఒలంపియాడ్ టాలెంట్ పరీక్ష నందు పీతల మనోహర్ సాదించిన జిల్లా స్థాయి ప్రదమ, రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకుకు సంభంధించి అవార్డులను తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో లలితకళాతోరణం నందు తెలంగాణా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ సినీ నటుడు రావు రమేష్ ల చేతుల మీదుగా అందుకున్నాడం. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ రామన్ యంగ్ జీనియస్ ఒలంపియాడ్ ఎండీ లయిన్ .వై.కిరణ్, స్కూల్ కరస్పాండెంట్ శిరిగినీడి సురేష్, డైరక్టర్ శిరిగినీడి నితీష్ పాల్గొన్నారు. ఈవిజయానికి కారకులైన ఉపాధ్యాయులకు , స్కూలు యాజమాన్యం ఈసందర్భంగా అబినందనలు తెలియజేసింది.అలాగే అవార్డు గ్రహీత మనోహర్ ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ,సిబ్బంది , పరిసర ప్రాంత ప్రజలు ,తదితరులు ఈ సందర్భంగా అభినందించారు.




# దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు వడివడిగా అడుగులు ఎంపీ వేమిరెడ్డి

## ప్రభాకర్ రెడ్డిఎయిర్పోర్ట్ ఏర్పాటు పరిశీలనకు విచ్చేసిన కేంద్ర బృందం





శ్రీచక్ర ప్రతినిధి దగదర్తి, ఫిబ్రవరి 21జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు.కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు శు క్రవారం దగదర్తి విమానాశ్రయం ఏర్పాటు ప్రాంతాన్ని భారత ప్రభుత్వ విమానయాన సంస్థ డీజీమ్ మల్లికా జయరాజ్, డీజీమ్ పరవేంధర్ తివారి, సీజేంద్ర కుమార్ రెడ్డి, సుజీన్ రాజు పరిశీలించారు. ఈ పర్యటనలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, కలెక్టర్ ఆనంద్, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మనం భాగస్వామిగా వుండడంతో అనేక పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి పనులు మొదలవుతున్నాయని చెప్పారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు దగదర్తికి ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా బృందాన్ని పరిశీలనకు పంపడం, ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు వెంటనే మొదలుపెట్టాలని ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామంగా చెప్పారు. ఇది ప్రారంభం అని ఇక ఆగదని ఎంపీ అన్నారు. నెల్లూరుజిల్లాలో బిపిసిఎల్, ఇండోసోల్ వంటి పెద్దపెద్ద పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయని, మరిన్ని పరిశ్రమలు కూడా ముందుకొస్తున్నాయని, గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా పర్యావరణ నిబంధనలను మేరకు అనుమతులు ఇచ్చేలా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు. కేంద్రంలోని మంత్రులను కలుస్తూ నిధుల మంజూరుకు సీఎం, డిప్యూటీ సీఎం కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఢల్లీ?కి వెళ్లిన సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలు కేంద్ర జల్‌శక్తి మంత్రిని కలిసి జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి కనెక్షన్లు మంజూరుకు, పోలవరం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. మన కూటమి ప్రభుత్వం ఎన్‌డిఏలో కీలకంగా వుండడంతోనే ఎయిర్‌పోర్టు పనులు ఇంత స్పీడ్‌గా మొదలవుతున్నాయని ఎంపీ చెప్పారు.రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరే సమయం ఆసన్నమైందని అన్నారు. దగదర్తి ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో పారిశ్రామిక రంగానికి నెల్లూరు జిల్లా ఒక దిక్సూచిలా మరనుందన్నారు. 2019 జనవరి 6న సీఎం హోదాలో చంద్రబాబు విమానాశ్రయం ఏర్పాటుకు భూమి పూజ చేశారని, ఆ సమయంలో తాను కావలి ఇన్చార్జిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. మళ్లీ ఇప్పుడు తాను ఎంపీగా ఉన్న సమయంలో విమానాశ్రయం పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుమారు రెండేళ్లలోనే ఈ పనులన్నీ కూడా పూర్తయి విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని ఆయన చెప్పారు. రైతులందరూ కూడా తమ బిడ్డల భవిష్యత్తు కోసం భూములను ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, ఎవరికి ఇబ్బందులు లేకుండా నష్టపరిహారం చెల్లించేందుకు కలెక్టర్ చర్యలు చేపట్టినట్లు ఎంపీ చెప్పారు.కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దగదర్తిలో విమానాశ్రయం ఏర్పాటుతో భారతదేశ పటంలో నెల్లూరు జిల్లా తలమానికంగా నిలవనుందని అన్నారు. 2019లో దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజ చేశారని, గత ప్రభుత్వం పూర్తిగా విమానాశ్రయాన్ని నిర్లక్ష్యం చేయడంతో పనులు నిలిచిపోయాయన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు ప్రత్యేక కృషి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు చొరవతో మళ్లీ ఎయిర్‌పోర్టు మొదలయ్యాయని చెప్పారు. రామాయపట్నం పోర్టు, కృష్ణపోర్టుకు అనుసంధానంగా దగదర్తిలో ఎయిర్‌పోర్టు నిర్మించాలని, జిల్లాలో పారిశ్రామి ప్రగతి సాధించాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు చర్యలు చేపట్టారని చెప్పారు. డిపిఆర్‌లు తయారుచేసి 96 కోట్ల నిధుల విడుదలకు కూడా సీఎం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. రైతులందరూ కూడా తమ బిడ్డల భవిష్యత్, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ భూములను ఇచ్చేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. ఎయిరిండియా అధికారులు టెండర్లు, డిపిఆర్ మొదలైన ప్రక్రియలను పూర్తి చేయాలని కోరారు. అన్ని పనులు పూర్తయితే త్వరలోనే కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ దగదర్తి లో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రక్రియ మొదలుపెట్టినట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటు పరిశీలనకు ఢిల్లీ నుంచి విచ్చేసిన కేంద్ర బృందానికి జిల్లా యంత్రాంగం తరఫున పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు ఎంపీ గారు ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 1400 ఎకరాల భూములు అవసరం కాగా, ఇప్పటికే 700 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియను కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నష్టపరిహారం చెల్లించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. విమానాశ్రయం ఏర్పాటుకు రైతులంరూ కూడా సహకరించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు ఆమోదయోగ్యమైన భూ రీ సర్వే చేపట్టేందుకే గ్రామ న భలను నిర్వహించడం జరుగుతుంది.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





శృంగవృక్షం /పాలకోడేరు ఫిబ్రవరి 21 (శ్రీ చక్ర ) భూ రీ సర్వేలో లోటుపాట్లను తెలుసుకునేందుకు శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. గ్రామ సభలో రైతులతో పాటు జిల్లా కలెక్టర్ కూడా నేలమీద పరిచిన బరకంపై కూర్చుని గ్రామసభను నిర్వహించి రైతుల నుండి సమస్యలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతులతో మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు లేకుండా చక్కటి పరిష్కార మార్గాన్ని అందించేందుకే భూముల రీ సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. భూ రీ సర్వే ద్వారా రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి అపోహలకు తావులేని వాస్తవ రికార్డులను రూపొందించడమే లక్ష్యం అన్నారు. ప్రతి రైతు ఎంతో కష్టపడి సంపాదించుకున్న భూములు వాస్తవ కొలతలతో వారికి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు మార్గ నిర్దేశికాలను జారీ చేస్తూ ఏదైనా రైతు భూమిని రీసర్వే చేసే సందర్భంలో ఫలానా తేదీ, ఫలానా సమయంలో మీ భూమిని రీ సర్వే చేయడానికి వస్తున్నామని ముందుగానే నోటీసు జారీ చేసి వారి సమక్షంలోనే భూమిని సర్వే చేయమని ఆదేశించడం గొప్ప పరిణామం అన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి తొలుత రీ సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు. పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామంలో గత 15 రోజులుగా రీ సర్వే నిర్వహించడం జరుగుచున్నదని, వాస్తవ భూమి లెక్కలు నిర్ధారించుకున్న అనంతరం వ్యక్తిగతంగా భూముల కొలతలను రైతుల సమక్షంలోనే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రీ సర్వేలో ఉత్పన్నమయ్యే సమస్యలను తక్షణమే పరిష్కారం చూపే దిశగా ప్రతి మండలానికి ఒక సర్వే డిప్యూటీ తహసిల్దార్ ను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 20 మండలాల్లో 20 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. 20 గ్రామాలలో 37 వేల ఎకరాలు సర్వే చేయవలసి ఉండగా, ఇప్పటివరకు 22 వేలు ఎకరాలు సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. 24 వేల మంది రైతులు ఉండగా 15 వేల మంది రైతులకు ఇప్పటికే నోటీసులు అందజేసి సర్వేకు హాజరు కావలసిందిగా కోరడం జరిగిందని తెలిపారు. వివాదరహిత భూములను పొందేందుకు రైతులు రీ సర్వేకు హాజరై సర్వే బృందానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.తొలుత పలువురు రైతులు రీ సర్వేలో భాగంగా తలెత్తుతున్న సమస్యలను, సందేహాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో, వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సందేహాలను నివృత్తి చేసి, సమస్యలు లేకుండా రీ సర్వేని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామసభలో భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహసిల్దార్ ఎన్.వి విజయలక్ష్మి, సర్పంచ్ జంగం సూరిబాబు, ఎంపీటీసీ ఎస్.సత్యకృష్ణ, స్థానిక నాయకులు కలిదిండి కృష్ణంరాజు, రామకృష్ణ రాజు, సర్వే డీటిలు, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం...!

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి. ఎస్సీ, ఎస్టీ పట్టబద్రుల ఆత్మీయ సమావేశంలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాథూర్ లు.







రామచంద్రపురం, ఫిబ్రవరి 21( శ్రీచక్ర)పట్టభద్రులారా అభివృద్ధికి ఓటెయ్యండి కూటమి అభ్యర్థికి సహకరించండి ఎన్డీఏ కూటమి ఎనిమిది మాసాల పాలన మా ప్రభుత్వానికి రెఫరండంగా భావిస్తాము అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలో లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో నియోజవర్గ స్థాయి ఎస్సీ,ఎస్టీ పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణల, కూటమి ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన పట్టబద్రులు నుద్దేశించి మంత్రి సుభాష్ మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక ఓటర్లు కూటమి ప్రభుత్వానికి కొండంత బాసటగా నిలిచారన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సహకరించాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు, ఎనిమినెలల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని భేరీజు వేసుకొని పట్టబదులు ఓటెయ్యాలన్నారు. అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో రాష్ట్రానికి రూ. 6.80 లక్షల కోట్లు పెట్టుబడులు రూపంలో రానున్నాయని, తద్వారా 4.30 లక్షల ఉద్యోగ అవకాశాలు రానున్న యన్నారు. జగన్ పాలనలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, సుమారు 40 పరిశ్రమలు వెనక్కి వెళ్ళిపోయాయి అని విమర్శించారు. జగన్ కు లండన్ మందులు వికటించి ఉండవచ్చని, అందుకే పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని, ఆయనకు మంచి వైద్యం అందించాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం తగినన్ని నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా విశాఖ ఉక్కుకు వేలకోట్లు కేటాయిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం కాకుండా కాపాడారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉ ద్యోగులకు జీతాలు,పించన్లు సకాలంలో ఇస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి పాలన ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గత వైసిపి పాలనలో ఎస్సీ,ఎస్టీల సంక్షేమం, సబ్ ప్లాన్ నిధులు సైతం దారి మళ్లించారని ఈసంధర్భంగా విమర్శించారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలు సత్వరం అమలు చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలో సీనియర్ నాయకుడు, నిబద్ధతకు మారుపేరుగా ఉన్న కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు(1) వేసి గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ విజ్ఞులైన పట్టభద్రులంతా తనను బలపరచాలని, మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్లను గెలిపించిన రీతిలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల తదితర సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కూటమి ప్రభుత్వాన్ని సమర్థిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు రవ్వ నాగభూషణం, కాటే సుబ్రమణ్యం, సిరా సురేష్, దూడల శంకర్నారాయణ, ఆకుమర్తి చిన్న తదితరులు మాట్లాడితూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన పథకాలన్నీ గత జగన్ ప్రభుత్వం రద్దు చేయగా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆ పథకాలన్నీ పునరుద్ధరించి అమలు చేస్తూ దళితుల పక్షాన నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పెద్ద ఎత్తున పట్టబద్రులు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## చరిత్ర సృష్టించిన కేరళ.. తొలిసారి రంజీ ఫైనల్లోకి !




అహ్మదాబాద్: దేశవాళీ క్రికెట్ రంజీ ట్రోఫీ ఫైనల్లోకి కేరళ దాదాపు ప్రవేశించింది. తొలి సెమీస్ మ్యాచ్‌లో ఇవాళ అయిదో రోజు ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో రెండు పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. దీంతో దాదాపు ఫైనల్లో అడుగుపెట్టే అవకాశాన్ని కేరళ కన్ఫర్మ్ చేసుకున్నది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేరళ 457 రన్స్ చేయగా, గుజరాత్ జట్టు 455 రన్స్‌కు ఆలౌటైంది.అయితే ఇవాళ అయిదో రోజు మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. చివరి రోజు కేరళ ఆధిక్యాన్ని దాటేందుకు గుజరాత్ మరో 28 పరుగులు చేయాల్సి ఉంది. గుజరాత్ వద్ద కేవలం మూడు వికెట్లు ఉన్నాయి. అయితే కేరళ స్పిన్నర్ ఆదిత్య సార్వతే.. మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో గుజరాత్ ఆధిక్యాన్ని సాధిస్తుందనుకున్న సమయంలో.. కేరళ స్పిన్నర్ ఆదిత్య ఆ జట్టుకు చెక్ పెట్టేశాడు. చివరి మూడు వికెట్లను అతనే తీసుకున్నాడు. కేవలం రెండు పరుగుల తేడాతో ఆధిక్యాన్ని కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కేరళ ఇప్పటికే 34 రన్స్ ఆధిక్యాన్ని సాధించింది. మ్యాచ్ డ్రా అయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా కేరళ ఫైనల్ ఎంట్రీ ఖరారైనట్లే.రంజీ ట్రోఫీలో 68 ఏళ్ల తర్వాత కేరళ జట్టు తొలిసారి ఫైనల్లోకి ప్రవేశించింది. చాలా నాటకీయమైన రీతిలో ఫైనల్ ఎంట్రీ దక్కింది. క్వార్టర్స్ మ్యాచ్‌లో కూడా ఒక్క పరుగు లీడ్‌తో సెమీస్‌కు కేరళ ఎంటర్ అయ్యింది. జమ్మూకశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో.. కేరళ జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు ఆధిక్యాన్ని సాధించింది. అయితే మ్యాచ్ డ్రా కావడంతో.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా ఆ జట్టు సెమీస్‌లోకి ఎంటర్ అయ్యింది.విదర్భతో జరుగుతున్న రెండో సెమీస్ మ్యాచ్‌లో.. ముంబై రెండో ఇన్నింగ్స్‌లో 407 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగింది. అయితే ఇవాళ అయిదో రోజు కడపటి వార్తలు అందేసరికి ఆ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 208 రన్స్ చేసింది. మరో 50 ఓవర్లలో ముంబై 198 రన్స్ చేయాల్సి ఉంది. ఒకవేళ మ్యాచ్ ఓడితే.. ముంబై ఫైనల్ ఆశలు గల్లంతు అయినట్లే. ఒకవేళ మ్యాచ్ డ్రా అయినా.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా విదర్భ ఫైనల్లోకి వెళ్తుంది.

## గంగూలీ బయోపిక్‌లో రాజ్ కుమార్ రావు.. దాదా ఏమన్నాడు అంటే.!

టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీజీవిత చరిత్ర ఆధారంగా ఓ సినిమా రాబోతుందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీలో దాదా పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు నటించబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఇదే విషయంపై గంగూలీ స్పందించాడు."నేను విన్నంతవరకు నా బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావునటించబోతున్నాడు. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. అలాగే ఇది ప్రకటించిన అనంతరం తెరపైకి రావడానికి కనీసం సంవత్సరం కంటే ఎక్కువ సమయం పడుతుందంటూ'' గంగూలీ చెప్పుకోచ్చాడు.మరోవైపు ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి రాజ్ కుమార్ రావుని సంప్రదించగా.. అతడు ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని లవ్ ఫిల్మ్స్ తెరకెక్కించనుండగా.. విక్రమాదిత్య మొత్వానీ దర్శకత్వం వహించనున్నాడు. మరోవైపు ఇప్పటికే పారిశ్రామిక వేత్త శ్రీకాంత్ బయోపిక్‌లో నటించిన రాజ్ కుమార్ రావు దాదా బయోపిక్‌లో నటిస్తే ఎలా ఉంటాడో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.గంగూలీ క్రికెట్ కెరీర్ విషయానికి వస్తే.. భారత్ తరపున అతడు 113 టెస్టులు మరియు 311 వన్డేలు ఆడాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన గంగూలీ అంతర్జాతీయ కెరీర్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 18,575 పరుగులు చేశాడు. 2008లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన అనంతరం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (అంః) అధ్యక్షుడిగా.. తరువాత భారత క్రికెట్ నియంత్రణ మండలి (ఃఅఅఎ) అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు



## మీకు మరో అవకాశం ఉంటుందని తెలుసుకోండి.. చాహల్‌తో విడాకుల వేళ ధనశ్రీ పోస్ట్ వైరల్

అంతా ఊహించినట్లే జరిగింది. గత కొన్ని నెలలుగా టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ దంపతులు విడిపోతున్నారన్న వార్తలు నిజమయ్యాయి. గురువారం ముంబై బాంద్రాలోని ఫ్యామిలీ కోర్టుకు హాజరైన చాహల్, ధనశ్రీకి జడ్జీ విడాకులు మంజూరు చేశారు. విడాకులపై చాహల్, ధనశ్రీ తమ సోషల్‌మీడియా అకౌంట్లలో తమదైన శైలిలో రాసుకొచ్చారు.'మనం పడే బాధలు, ఎదుర్కొనే పరీక్షలను కొంతకాలం తర్వాత ఆ దేవుడు ఆశీర్వాదాలుగా మార్చగలడని తెలిసింది. మీరు ఈ రోజు ఏదైనా విషయం గురించి ఒత్తిడి, ఆందోళనకు గురైతే మీకు మరో అవకాశం ఉందన్న విషయాన్ని తెలుసుకోండి. బాధలను మర్చిపోయి దేవుడిని ప్రార్థించండి. ఆయనపై మీకున్న విశ్వాసమే అంతా మంచి జరిగేలా చేస్తుంది' అంటూ ధనశ్రీ ఎమోషనల్‌గా పోస్ట్ పెట్టింది. 'ఒత్తిడి నుంచి ఆశీర్వాదం' వరకూ అంటూ ఈ పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చింది.అంతకుముందు చాహల్ కూడా దేవుడికి కృతజ్ఞతలు అంటూ ఓ పోస్టు పెట్టారు. ఆ దేవుడు తనని లెక్కలేనన్ని సార్లు రక్షించాడని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నానని గుర్తించేలోపే భగవంతుడు దాన్నుంచి బయటపడేశాడని గుర్తు చేసుకున్నారు. ఎల్లప్పుడూ తనకు రక్షణగా ఉన్న ఆ దేవుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అంటూ ఇన్‌స్టా పోస్ట్‌లో రాసుకొచ్చారు. అయితే, ఇద్దరూ తమ పోస్ట్‌లో విడాకుల గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం.కాగా, ధనశ్రీ–చాహల్ జంట నిన్న కోర్టుకు హాజరైనట్లు జాతీయ మీడియా పేర్కొంది. తొలుత ఈ ఇద్దరికి 45నిమిషాల పాటు కౌన్సిలింగ్ ఇచ్చిన జడ్జీ విడిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. పరస్పర అంగీకారంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుపడంతో జడ్జీ విడాకులకు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. ఇక ధనశ్రీకి భరణంగా రూ.60 కోట్లు




చెల్లించేందుకు చాహల్ సిద్ధమయ్యాడని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.చాహల్.. దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న పెండ్లి చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇటీవలే ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' నేమ్‌ను తీసేయడంతో ఈ జంట విడాకులు తీసుకోబోతోందంటూ పుకార్లు వ్యాపించాయి. ఆ తర్వాత చాహల్ సైతం 'న్యూ లైఫ్ లోడెడ్' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చాడు. దీంతో వీరు విడాకులు తీసుకోవడం ఖాయం అని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే వీరు తమ సోషల్ మీడియా ఖాతాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో ఆ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లైంది. ఈ క్రమంలోనే తాజాగా వీరిద్దరికీ విడాకులు మంజూరయ్యాయి.

## భారత్ గెలిచింది కానీ మొదటి స్థానం కాదు.. సెమీ ఫైనల్ అవకాశం ఉందా?

భారత జట్టు తన తొలి మ్యాచ్‌లోనే విజయం సాధించి 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సిరీస్‌ను అద్భుతంగా ప్రారంభించింది. గ్రూప్ ఏలో ఉన్న భారత జట్టు తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో ఆడింది. ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసింది. వారు భారత జట్టు బౌలింగ్ ను ఎదుర్కోలేక 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌట్ అయింది. భారత జట్టు స్టార్ బౌలర్ షమీ తన అద్భుతమైన బౌలింగ్ తో 5 వికెట్లను పడగొట్టాడు. టీమిండియా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.అనంతరం బ్యాటింగ్ కు దిగిన భారత జట్టు 46.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. భారత ఆటగాడు శుభ్‌మన్ గిల్ అద్భుతమైన సెంచరీ(101) సాధించాడు. ఈ విజయంతో భారత జట్టు గ్రూప్ ఏ పాయింట్ల పట్టికలో రెండో స్థానాన్ని దక్కించుకుంది. టీమిండియా ఒక మ్యాచ్ ఆడి 0.408 నికర రన్ రేట్‌తో రెండు పాయింట్లను కలిగి ఉంది.గ్రూప్ ఏలో న్యూజిలాండ్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్ తన తొలి మ్యాచ్ లో పాకిస్థాన్ ను 60 పరుగుల తేడాతో ఓడించింది. దీంతో న్యూజిలాండ్ కూడా రెండు పాయింట్లు, +1.2 నికర రన్ రేట్‌ను పొందింది. అత్యధిక నికర రన్ రేట్ ఆధారంగా పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ భారత్‌ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది.బంగ్లాదేశ్, పాకిస్తాన్ మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఒక్కొక్క మ్యాచ్‌లో ఆ రెండు జట్లు ఓడిపోయాయి.పాకిస్తాన్ నికర రన్ రేట్ -1.2, ఇది చాలా పేలవంగా ఉంది.రాబోయే మ్యాచ్‌లు చాలా ముఖ్యమైనవి. ముఖ్యంగా 23వ తేదీన గ్రూప్ ఏలో పాకిస్థాన్, భారత జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో భారత జట్టు గెలిస్తే సెమీఫైనల్ స్థానాన్ని ఖాయం చేసుకోవచ్చు.

## రంజీ ఫైనల్లో కేరళ వర్సెస్ విదర్భ

నాగపూర్: రంజీ ట్రోఫీ రెండో సెమీఫైనల్లో ముంబై జట్టు ఓటమి పాలైంది. 80 రన్స్ తేడాతో విదర్భ విజయం సాధించి ఫైనల్లోకి ప్రవేశించింది. 406 రన్స్ టార్గెట్‌తో రెండో ఇన్నింగ్స్ ఆడిన ముంబై జట్టు.. ఇవాళ అయిదో రోజు 325 రన్స్ చేసి ఆలౌటైంది. ముంబై జట్టులో శార్దూల్ ఠాకూర్ హాఫ్ సెంచరీ చేశాడు. విదర్భ బౌలర్ హర్ష్ దూబే.. తన ఖాతాలో అయిదు వికెట్లు వేసుకున్నాడు. విదర్భ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 383, రెండో ఇన్నింగ్స్‌లో 292 రన్స్ చేసింది.



అయితే ముంబై తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 270 రన్స్ మాత్రమే చేసి ఆలౌటైంది.ఇక గుజరాత్, కేరళ మధ్య జరిగిన తొలి సెమీఫైనల్ డ్రా అయ్యింది. అయితే ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కేరళ ఆధిక్యం సాధించడం వల్ల ఆ జట్టు ఫైనల్‌కు క్వాలిఫై అయ్యింది. రంజీ చరిత్రలో తొలిసారి కేరళ ఫైనల్‌కు ఎంట్రీ ఇచ్చింది. కేరళ తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కేవలం రెండు పరుగుల ఆధిక్యం మాత్రమే సాధించింది. కానీ లీడ్ వల్ల ఆ జట్టు ఫైనల్‌కు ప్రవేశించింది. కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 457 , రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 114 రన్స్ చేసింది. గుజరాత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 455 రన్స్ చేసింది.ఫిబ్రవరి 26వ తేదీ నుంచి కేరళ, విదర్భ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నది.

## అందుకే కోహ్లీ తడబడుతున్నాడు: హర్భజన్ సింగ్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్పిన్ బౌలింగ్‌లో తడబడటానికి గల కారణాన్ని దిగ్గజ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తెలిపాడు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోవడం వల్లే స్పిన్ బౌలింగ్‌లో కోహ్లీ విఫలమవుతున్నాడని అభిప్రాయపడ్డాడు. అతను ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా స్వేచ్ఛగా స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలని సూచించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ(38 బంతుల్లో 22) లెఫ్టార్మ్ స్పిన్నర్ రిషద్ హూస్సేన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు.అతని బౌలింగ్‌లో తీవ్రంగా తడబడిన కోహ్లీ.. 10 డాట్ బాల్స్ ఆడాడు. చివరకు ఒత్తిడిలో నిర్లక్ష్యపు షాట్ ఆడి క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. గత నాలుగేళ్లలో లెఫ్టార్మ్ స్పిన్నర్లకు కోహ్లీ ఔటవ్వడం ఇది 12వ సారి. టెస్ట్ క్రికెట్‌లో ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌కు తడబడుతున్న కోహ్లీ.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్పిన్ బౌలింగ్ ఆడలేకపోతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తమ తదుపరి మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌కు ముందే కోహ్లీ తన స్పిన్ బలహీనతను అధిగమించాలని విరాట్ కోహ్లీకి హర్భజన్ సింగ్ సూచించాడు.అనవసర ఒత్తిడిని పక్కన పెట్టి ఆటను ఆస్వాదించాలన్నాడు. 'విరాట్ కోహ్లీ స్లోయర్ బౌలర్లు, లెగ్ స్పిన్నర్లతో కాస్త అసౌకర్యానికి గురవుతున్నాడు. లెగ్ స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు కోహ్లీ ప్రణాళికలు రచించాలి. ఫామ్‌లో లేనప్పుడు క్రీజులో సెట్ అయ్యేందుకు కాస్త సమయం పడుతోంది. విరాట్ కోహ్లీ విషయంలోనూ అదే జరుగుతోంది. క్రికెట్ ఓ గొప్ప గేమ్. ఎంత పెద్ద ఆటగాడైనా.. ఎంత పేరున్నా ఇక్కడ పనిచేయదు. ఆటగాళ్ల మదిలో ఉండే ఆలోచనలే ముందుకు నడిపిస్తాయి. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో.. క్రీజులో సెట్ అయ్యేందుకు ఎక్కువ సమయం తీసుకుంటున్నానే ఆలోచనతో కోహ్లీ స్టక్ అయ్యాడనిపించింది.అతను తన ఆటపై నమ్మకం ఉంచి ఆడాలి. అతను ఎవరికి నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. అతను



ఇప్పటికే ఛాంపియన్ ప్లేయర్. ఈ రోజు రిటైర్ అయినా.. అతన్ని ఛాంపియన్ ప్లేయర్‌గా చూస్తారు. తన ఆటతో దేశానికి ఎన్నో విజయాలు అందించాడనే చెబుతారు. ఇప్పుడు అతను చేయాల్సింది ఆటను ఆస్వాదించడమే. మదిలో నుంచి అనవసర ఒత్తిడిని తీసేయాలి.బంగ్లాతో మ్యాచ్‌లో ఫామ్ అందుకోవాలని, పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు రెడీ అవ్వాలనే ఆలోచన కోహ్లీ ఉన్నట్లు కనిపించింది. కానీ అలా జరగలేదు. చాలా స్లో ఇన్నింగ్స్ ఆడాడు. స్ట్రైక్ రొటేట్ చేయలేకపోయాడు. కానీ ఆస్ట్రేలియాలో కోహ్లీ లాఫ్టెడ్ కవర్ డ్రైవ్స్, స్వీప్ షాట్స్ ఆడటం మనం చూశాం.అతను తనపై నమ్మకం పెంచుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటేనే కోహ్లీ ఫామ్ అందుకోగలడు. అతను పరుగులు చేయడం జట్టుకు అవసరం. తదుపరి మ్యాచ్ నుంచే కోహ్లీ పరుగులు చేయాలి. ఒకవేళ సెమీఫైనల్‌కు అఫ్గానిస్థాన్ వస్తే పరిస్థితి ఏంటి? అప్పుడు కోహ్లీ ముగ్గురు క్వాలిటీ స్పిన్నర్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాబట్టి వీలైనంత త్వరగా కోహ్లీ ఈ బలహీనతను అధిగమించాలి. కోహ్లీ బ్యాటింగ్ చూసేందుకు అభిమానులంతా ఆసక్తిగా ఉన్నారు.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా తమ తదుపరి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. ఆదివారం ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్ న్యూస్.. తిరిగి రానున్న కెప్టెన్!

ఎఖఒ 2025: ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమైంది. ఐసీసీ టోర్నమెంట్లలో ఎప్పుడూ బలంగా కనిపింటే ఆస్ట్రేలియా జట్టు ఈ సారి కాస్త బలహీనంగా కనిపిస్తోంది. దీనికి కారణం ఆ జట్టులోని కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించడమే. ఇదే కాకుండా ఈ ఆటగాళ్లు ఐపీఎల్ 2025 నుంచి బయటపడే ముప్పును కూడా ఎదుర్కొంటున్నారు.ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్, ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ వంటి మ్యాచ్ విన్నింగ్ ఆటగాళ్లు గాయాల కారణంగా ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి వైదొలిగారు. ఈ నేపథ్యంలో ఈ ఆటగాళ్లను సొంతం చేసుకున్న ఐపీఎల్ జట్ల కూడా కాస్త ఆందోళన పెరిగింది. ఈ క్రమంలో ఈ ముగ్గురు ఆటగాళ్లలో ఒకరు ఐపీఎల్ లో ఆడేందుకు సిద్ధమవుతున్నట్లు సూచించారు. అతడెవరో కాదు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ గా వ్యవహరించిన పాట్ కమ్మిన్స్.ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాట్ కమ్మిన్స్ నిష్క్రమించిన తర్వాత స్టీవ్ స్మిత్ ఆ టోర్నమెంట్ కోసం ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్ గా ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియా జట్టు తన ఛాంపియన్స్ ట్రోఫీ పోరును ఇంగ్లాండ్ తో జరిగే మ్యాచ్ తో ప్రారంభిస్తుంది. ఇదిలా ఉండగా తాజాగా ఐపీఎల్ లో ఆడడం గురించి పాట్ కమ్మిన్స్ కీలక వివరాలను వెల్లడించాడు. "ప్రస్తుతం ఇదే నా లక్ష్యం. టీ20లో ప్రతి బౌలర్ కు నాలుగు ఓవర్లు ఉంటాయి. కాబట్టి ఐపీఎల్ 2025 సీజన్ మ్యాచ్ ఫిట్‌నెస్ పొందడానికి అనువైన మైదానాన్ని అందిస్తుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్, తర్వాత జరిగే టెస్ట్ మ్యాచ్ లకు చాలా మంచి సన్నాహకం. ప్రస్తుతానికి లక్ష్యం ఏమిటంటే.. వచ్చే వారం బౌలింగ్ ప్రారంభించడం, ఐపీఎల్ వరకు సిద్ధం కావడం." అని పాట్ కమ్మిన్స్ అన్నాడు. అంటే ఈ ఐపీఎల్ లో పాట్ కమ్మిన్స్ సన్ రైజర్స్ జట్టుకు మరోసారి నాయకత్వం వహించే అవకాశం ఉంది.ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు పాట్ కమ్మిన్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. గత సీజన్‌లో అతని




కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. దీంతో పాటు సన్ రైజర్స్ జట్టు ఫైనల్స్‌కు చేరుకుంది, అయితే ఫైనల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో సన్‌రైజర్స్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. 2024 ఐపీఎల్ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ పాట్ కమ్మిన్స్‌ను రూ.20.5 కోట్లకు కొనుగోలు చేసింది. అదే సమయంలో సన్‌రైజర్స్ మరోసారి తమ కెప్టెన్‌పై విశ్వాసం వ్యక్తం చేసింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు, ఫ్రాంచైజీ కమ్మిన్స్‌ను రూ.18 కోట్లకు నిలుపుకోవాలని నిర్ణయించింది.పాట్ కమ్మిన్స్ ఇప్పటివరకు ఐపీఎల్‌లో మొత్తం 58 మ్యాచ్‌లు ఆడాడు. ఈ స్టార్ బౌలర్ తన బౌలింగ్ తో 63 వికెట్లు పడగొట్టాడు. పాట్ కమ్మిన్స్ 515 పరుగులు కూడా చేశాడు. ఐపీఎల్‌లో అతని అత్యుత్తమ ఇన్నింగ్స్ 66 పరుగులు. ఇది కాకుండా అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 34 పరుగులకు 4 వికెట్లు తీయడం.

# రైతులు సామూహిక ఎలకల నివారణకు "విషపు ఎర" మందును సద్వినియోగం చేసుకోవాలి.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.






శృంగవృక్షం /పాలకోడేరు ఫిబ్రవరి 21 (శ్రీ చక్ర).శుక్రవారం పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సామూహిక ఎలకల నివారణ కార్యక్రమాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న "విషపు ఎర"" (ఎలకల నివారణ మందు) మందును సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా మందును రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈ ముందును బ్రోమాడియోలోన్, నూకలు, వంట నూనె మిశ్రమముతో తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు రెండు, మూడు గ్రాములు చొప్పున విషపుఎర మందును పొట్లాలుగా కట్టి రైతులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు 1,120 కేజీల బ్రోమాడియోలోన్ మందును సరఫరా చేయడం జరిగిందని దీనికి నూక, వంట నూనె కలిపి మిశ్రమం తయారు చేసి రెండు లక్షల ఎకరాలకు సంబంధించి 1.08 రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాలకోడేరు మండలానికి 62 కేజీలు బ్రోమాడియోలోన్ ప్రభుత్వం సరఫరా చేయడం జరిగిందని, నూకలు, వంట నూనెను పంచాయతీ లేదా కోపరేటివ్ శాఖ నుండి సేకరించి మిశ్రమాన్ని తయారు చేయడం జరుగుతుందన్నారు. పాలకోడేరు మండలంలో సుమారు 2,200 కేజీలు విషపు ఎర ముందును 14 గ్రామాల్లోని రైతులకు పంపిణీ చేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈరోజు జిల్లాలోని 12 మండలాల్లో సామూహిక ఎలకల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. శృంగ వృక్షం గ్రామ ప్రజల తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శృంగ వృక్షం వచ్చిన జిల్లా కలెక్టర్ ను స్థానిక మహిళలు కలిసి త్రాగునీటి సమస్య పరిష్కారానికి విన్నవించుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించి, సమస్యను పరిష్కరించి శుక్రవారం సాయంత్రం లోపుగా నివేదిక అందజేయాలని ఆదేశించడం జరిగింది. సచివాలయ సిబ్బంది లక్ష్యాల మేరకు నిబద్ధతతో పని చేయాలి..×జిల్లా కలెక్టర్ శృంగ వృక్షం గ్రామంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గ్రామ సచివాలయాల సిబ్బందితో సమావేశమై ప్రస్తుతం సిబ్బంది ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారు అని ప్రశ్నించి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందికి కేటాయించిన పనులను సకాలంలో నిబద్ధతగా పనిచేయాలని ఆదేశించారు. కార్మికులకు ప్రయోజనాలు చేకూర్చేలా అసంఘటితరంగాల్లో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి "ఈ-శ్రమ" పోర్టల్ నందు నమోదు చేయించాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ సిబ్బందితో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకునేలా పర్యవేక్షించాలన్నారు. రక్తహీనత కలిగిన మహిళలు, బాలలు ఉ ండకూడదన్నారు. పేదలకు మంచి వైద్య సేవలను అందించి గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి వి.నారాయణ రావు, సహాయకులు వెంకట పావని, ఊర్మిళ, రాణి, సచివాలయాల సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడిన 11 మందికి జరిమానా



కర్నూలు, ఫిబ్రవరి 21(శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డుప్రమాదాల నియంత్రణలో భాగంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా కర్నూలు మూడవ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ,ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. పట్టుబడిన మొత్తం 12 మందిపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం కర్నూలు జే ఫ్ సీ ఎం కోర్టులో హజరు పరచారు. వీరందరికి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ ఒకరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడ్డ 11 మందికి ఒక్కొక్కరి పై రూ. 1000/- జరిమానా విధించారు.

# మాతృ భాషలో ప్రావీణ్యంతో నే గుర్తింపు గౌరవం...!

## ప్రముఖ వైద్యులు యనమదల మురళీకృష్ణ.





రామచంద్రాపురం, ఫిబ్రవరి 21( శ్రీచక్ర) మనం పుట్టిన గడ్డపై సొంత ప్రాంతంలో అందరూ మాట్లాడే భాషలో తగినంత ప్రావీణ్యం పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ యనమదల మురళీకృష్ణ అన్నారు. దాంతోపాటు విస్తృతంగా ఆధునిక సాహిత్యాన్ని అధ్యయనం చేయడం వల్ల ఎదుటివారిలో ఆసక్తి కలిగేలా మాట్లాడగల సామర్థ్యం వస్తుందన్నారు. అన్ని రంగాలలోనూ ఉన్నత స్థాయికి చేరిన వారు మొదటిగా చక్కని చదువరులని, అధ్యయనం మనిషిని మనీషిగా మారుస్తుందని అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం పట్టణంలో స్థానిక శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఆధునిక సాహిత్యాన్ని చదవడం జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. స్మార్ట్ ఫోన్లో ప్రతి ఒక్కరూ తెలుగు కీబోర్డును డౌన్లోడ్ చేసుకొని తప్పనిసరిగా తెలుగులోనే అందరితోనూ కమ్యూనికేట్ చేయాలని ఆయన కోరారు. సభకు అధ్యక్షత వహించిన ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ లక్ష్మి మాతృభాషా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ సుజాత మాట్లాడుతూ భాషా నైపుణ్యాలు విద్యార్థుల ఎదుగుదలకు ఆలంబనగా ఉపయోగపడతాయని అన్నారు. హిందీ విభాగం అధ్యక్షులు డాక్టర్ ఎన్ వెంకట రమణ, ఇంగ్లీష్ విభాగం అధ్యక్షులు బేగం, తెలుగు అధ్యాపకులు ప్రభాకర్, చలం తదితరులు పాల్గొన్నారు.అనంతరం సత్య వర్ధన్ చిత్రించిన కళారూపాలతో ఆర్ట్ ఎగ్జిబిషన్ను డాక్టర్ మురళీకృష్ణ ప్రారంభించారు. తెలుగు విభాగం నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఎగ్జిబిషన్ కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థులు అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ ని అధ్యాపకులు ఘనంగా సత్కరించి, విద్యార్థి సత్యవర్ధన్ చిత్రించిన మురళీకృష్ణ చిత్రపటాన్ని బహూకరించారు.

# ఈ చెట్టు 33 లక్షలట...

రాజమండ్రి, ఫిబ్రవరి 21( శ్రీ చక్ర), దేశ విదేశాలకు చెందిన విభిన్న మొక్కలతో కనువిందు చేసే కడియం నర్సరీలో ఏదో ఓ ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది.. అందుకే భారత కుబేరుడు ముఖేష్ అంబానీ అంతటి వాడే నేరుగా తన వారిని కడియం పంపించి తాను గుజరాత్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్కులో ఇక్కడి నుంచే లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను తీసుకెళ్లారు... ఒకప్పుడు దేశీయ జాతులకు చెందిన మొక్కలను అభివృద్ధి చేసే పద్ధతి నుంచి మరికొన్నాళ్లకు విదేశీజాతుల మొక్కలను కడయం నర్సరీల్లోనే అభివృద్ధి చేసే స్థాయికి చేరుకున్నారు ఇక్కడి రైతులు. విభిన్నంగా ఆలోచించి ఏకంగా విదేశాల్లో వందేళ్ల వయసున్న మొక్కలను ప్రత్యేక కంటైనర్లు ద్వారా ఇక్కడికి రప్పించి అంతర్జాతీయ స్థాయి నర్సరీ మార్కెట్తో పోటీపడుతున్నారు.. ఇదిలా ఉంటే కడియం నర్సరీలో ఇప్పుడు ఓ అరుదైన ఏళ్లనాటి చెట్టు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. ఎన్నో వెరైటీ బోన్సాయ్ మొక్కలను అభివృద్ధి చేసి నర్సరీల నిండానింపిన అనుభవం ఉన్న కడియం నర్సరీ రైతులు తాజాగా తీసుకువచ్చిన భారీ ఆకారంగల బోన్సాయ్ చెట్లతో వృక్ష ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తున్నారు.తూర్పుగోదావరి జిల్లాలోని కడియంలో శ్రీ శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజు మూడు రోజుల క్రితం విదేశాల నుంచి వీటిని తీసుకొచ్చిన చెట్లు ఇప్పుడు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. భారీ ఆకారంలో కలసాన్ని పోలి ఉన్న ఈ భారీ వృక్షాలు అందర్నీ అబ్బుర పరుస్తున్నాయి. ఈ చెట్టును "సిల్క్ ఫ్లోస్ ట్రీ అని పిలిచే దీని శాస్త్రీయ నామం. వీటిని ప్రత్యేక కంటైనర్ ఉంచి 75 రోజుల క్రితం షిప్ లో వేస్తే చెన్నై నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయాలు చేపడుతున్నారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుకుంటుంటారని నర్సరీ యజమాని తెలిపారు. ఈ చెట్టు వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉంటుందని చెప్పారు.. కడియం నర్సరీలో ఉన్న ఈ చెట్లు ఇటీవలే హైదరాబాద్లోని చిలుకూరు సమీపంలో నిర్మించిన ఎక్స్పీరియం లో ఉన్నాయట.. సాధారణంగా బోన్సాయ్ మొక్కలు అంటేనే చాలా ఖరీదైనవిగా చెబుతుంటారు. ఇంత ఖరీదు ఎందుకు అంటే ఏళ్ల తరబడి వీటిని ఓ ప్రత్యేక రూపంలోకి మళ్లించేందుకు చాలా ప్రయాస పడుతుంటారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక వాతావరణంలో కూడా వీటిని కాపాడుకోవాల్సి ఉంటుంది.. కావాల్సిన ఆకృతిలోకి మళిచేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది.. అయితే ఇప్పుడు కడియం నర్సరీలో దర్శనమిస్తున్న ఈ అరుదైన వృక్షం సొంతం చేసుకోవాలంటే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే.. ఈ అరుదైన చెట్లు విషయానికి వస్తే ఒక్కొక్కటి రూ.35 నుంచి 40 లక్షలు ఉంటాయి.కాగా, నర్సరీలో ఉన్న ఈ చెట్టు ధర రూ.33 లక్షలు అని నర్సరీ యజమాని తెలిపారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పువ్వులు పూస్తాయి. అప్పుడు మరింత శోభాయమానంగా నీ మొక్కలు సందర్శకులను అలరిస్తాయి. ప్రపంచ నర్సరీ రంగంలో ఏమాత్రం తీసి పోమని చాటి చెప్పడానికే వీటిని ఇక్కడకు తీసుకొచ్చినట్లు నర్సరీ రైతు మల్లు పోలరాజు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శృంగవృక్షం ఆర్డబ్ల్యూఎస్ స్కీంలను తనిఖీ చేసిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు








పాలకోడేరు /శృంగవృక్షం, ఫిబ్రవరి 21( శ్రీ చక్ర) శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శృంగ వృక్షం రీసర్వే గ్రామ సభకు వచ్చిన సందర్భంలో స్థానిక మహిళలు తాగునీటి సరఫరా సమస్యలపై జిల్లా కలెక్టర్ కు విన్నవించడం జరిగింది. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆర్డబ్ల్యూఎస్ స్కీములను పరిశీలించి నివేదికను అందజేయాల్సిందిగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడంతో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బివివి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులు శృంగవృక్షం గ్రామము నందు రక్షిత మంచినీటి సరఫరా పథకములను శుక్రవారం పరిశీలించి, నీటి నాణ్యతా ప్రమాణములు పరీక్షించి క్లోరినేషన్ మోతాదు పెంచవల్సిందిగాను, పైడ్లైన్ల చివర స్కవర్ వాల్వు ఏర్పాటు చేయవల్సిందిగాను, చెరువులు నందు చెత్తా చెదారం బాగుచేసి పూర్తి స్థాయిలో నింపుటకు చర్యలు తీసుకోవల్సిందిగాను మరియు సిద్దయ్య కాలనీనందు పబ్లిక్ ట్యాపు ఏర్పాటు చేయుటకు కార్యదర్శి గ్రామ పంచాయితీ శృంగవృక్షం వారిని ఆదేశించియున్నారు. సమస్య శాశ్వతంగా పరిష్కారమునకు, మెయిన్ పైపులైను నుండి పైపులైను విస్తరణ చేయుటకు అంచనాలు తయారు చేయవల్సిందిగా పాలకోడేరు ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీరును ఆదేశించడం జరిగింది.ఆర్డబ్ల్యూఎస్ స్కీమ్ ల తనిఖీ సందర్భంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీరు పార్వతి, సర్పంచ్ జంగా సూరిబాబు, గ్రామపంచాయితీ సెక్రటరీ ఎ.కోదండరామయ్య పాల్గొన్నారు.

# పవన్ పై ఉండవల్లి కొత్త ప్రేమ



రాజమండ్రి, ఫిబ్రవరి 21, శ్రీ చక్ర) మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయ సన్యాసం చేశారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే ఆయన మాత్రం రాజకీయంగా దూరమయినా రాజకీయ సూచనలు చేయడం మాత్రం ఆపుకోలేకపోతున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తరచూ మీడియా సమావేశాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రాష్ట్ర విభజన హామీలు, మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ఇలా అనేక అంశాలపై మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడేవారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పెద్దగా మాట్లాడటం లేదు. అధికారంలోకి వచ్చి తక్కువ రోజులే కావడంతో పెద్దగా స్పందించడం లేదన్నది ఆయన సన్నిహితుల వాదన,2004 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత వరకూ ఉండవల్లి అరుణ్ కుమార్ ఒకవెలుగు వెలిగారు. రెండుసార్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. వైఎస్ ఆయన సలహాలు స్వీకరించేవారు. వైఎస్ ఆత్మ కేవీపీ రామచంద్రరావు కూడా ఉండవల్లితో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను వైఎస్ కు చేరవేసేవారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సలహాలు తీసుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన న్యాయవాది కూడా అవ్వడం కారణం. జక్కంపూడి రామ్మోహన్ రావు సాన్నిహిత్యంతో రాజకీయ రంగంలోకి కాలుమోపిన ఉండవల్లి అరుణ్ కుమార్ తర్వాత కాంగ్రెస్ లో కీలకంగా మారారు. అలాంటి ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్ తనయుడు వైఎస్ జగన్ కూడా ఆయనను సంప్రదించలేదు. జగన్ మైండ్ సెట్ వేరు. ఇక చంద్రబాబుకు ఉండవల్లి అరుణ్ కుమార్ కు మధ్య వైరుధ్యాలున్నాయి. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో పవన్ కల్యాణ్ ను ప్రశంసించడం మొదలు పెట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని ఉండవల్లి అన్నారంటే దువ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని ఉండవల్లి అన్నారంటే అందులో లోతైన అర్థముందని చెబుతున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ కు బీజేపీ అంటే పడదు. బీజేపీ పొత్తుతో పవన్ ఉన్నారు. అయినా సనాతన ధర్మం అంటూ కాషాయ వస్త్రాలు నిరంతరం ధరించే పవన్ కల్యాణ్ ను ప్రశంసిస్తున్నారంటే ఏదో పరమార్థం ఉండి ఉంటుందన్నది అనుకోక తప్పదు. అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయాల్లోకి తాను రానని చెబుతున్నారు. అంత అవసరం కూడా తనకు లేదంటున్నారు. అంతవరకూ బాగానే ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ఉండవల్లి మాట్లాడుతుంటారని చెబుతున్నారు. వినే నేత పవన్ కల్యాణ్ ఒక్కడే కావడంతో ఆయనతో తన మనసులో మాట చెప్పుకోవడానికే ఉండవల్లి ఈ రకమైన కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుందన్నారు. మొత్తం మీద పవన్ అయినా తన హితోక్తులు వినకబోతారా? అన్న ఆశతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనపడుతుంది.




# మలయాళ ఇండస్ట్రీ కీర్తిని గౌరవాన్ని 'మార్కో' తగ్గించిందా?


ఉన్ని ముకుందన్ కథానాయకుడిగా నటించిన భారీ యాక్షన్ చిత్రం 'మార్కో' పాన్ ఇండియాలో గ్రాండ్ సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. ఒక లోబడ్జెట్ సినిమా అసాధారణ విజయం సాధించడం వెనక కారణాన్ని ఆర్జీవీ తనదైన శైలిలో విశ్లేషించారు. ఈ సినిమా కోసం ఉపయోగించిన స్క్రీన్ ప్లే మ్యాజిక్ గురించి, యాక్షన్ సన్నివేశాల్ని మలిచిన తీరు గురించి అతడు అద్భుతంగా వర్ణించాడు. దక్షిణాది సినీ పరిశ్రమలో దర్శకులు చేయకూడని



తప్పుల గురించి ఆర్జీవీ విశ్లేషించారు. తెలుగు సినిమా హిస్టరీలో ఎన్నటికీ నిలిచిపోయే క్లాసిక్ సినిమాలను అందించిన రామ్ గోపాల్ వర్మ, ఇటీవల చెత్త సినిమాలు తీస్తున్నారని విమర్శల్ని ఎదుర్కొన్నా కానీ, ఆయన ఇతరుల సినిమాలను నిజాయితీగా విశ్లేషిస్తుంటే దానిపై ప్రశంసలు కురుస్తున్నాయి. పింక్‌విల్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దక్షిణాది దర్శకులు తమ సినిమాలను మేధోమథనం చేయడం గురించి పట్టించుకోరని రాము అన్నారు. దక్షిణాది దర్శకులు సన్నివేశాలను మాత్రమే చూస్తారు.. కథ గురించి పట్టించుకోరు. ఒక పెద్ద నటుడు ఒకసారి నాతో "నేను ఎప్పుడూ కథ వినను.. నా ప్రశ్న, మేరా ఎంట్రీ క్యా హై?" అని అన్నారని తెలిపాడు. ఎస్ఎస్ రాజమౌళి చిత్రాల నుండి ప్రేరణ పొంది సినిమాలు తీసిన దర్శకులను కూడా ఆయన విమర్శించారు. సలార్: పార్ట్ 1 – సీజ్‌ఫైర్, కల్కి 2898 ఏడి, కాంతారా నుంచి ప్రేరణ పొంది సినిమాలు తీస్తున్నారని రామూ అన్నారు. మలయాళంలో ప్రశంసలు పొందిన సినిమాల తప్పుల నుంచి నేర్చుకుని మార్కో ఎదిగాడని కూడా రామూ తనదైన శైలిలో మాలీవుడ్ పై పంచ్ వేసారు. ఉన్ని ముకుందన్ సింగిల్ హ్యాండెడ్ గా మలయాళ ఇండస్ట్రీ కీర్తిని తుంగలోకి తొక్కాడని ఆర్జీవీ వ్యంగ్య శైలిలో అన్నారు. మార్కో గురించి అద్భుతమైన విషయం ఏమిటో ఆర్జీవీ చర్చించారు. ఆ సినిమాలో రెచ్చగొట్టే హింస కాదు. దర్శకుడు ఆలోచనలు ఎల్లపుడూ విషయం లేని ఖాళీ దృశ్యాల కంటే శక్తివంతమైనవి. ఎంత నాటకీయంగా సన్నివేశాన్ని చిత్రీకరించారు అన్నది కీలకం. అత్యంత వివాదాస్పదమైన ఎ సెర్బియన్ ఫిల్మ్‌లోని అత్యంత దురదృష్టకరమైన సన్నివేశం దానిలోని రాజకీయ వ్యాఖ్యానం కారణంగా మాత్రమే వర్కవుటైంది. మార్కోలో, గర్భిణీ స్త్రీ హత్య ఆమె బిడ్డపై విధించిన మరణ దండన హింస ఖండించదగినవి... కానీ అది అంతే. హింస గురించి లేదా దానికి మన ప్రతిస్పందన గురించి ఈ చిత్రాన్ని తెరకెక్కించిన వారికి ఏమీ చెప్పనవసరం లేదు. క్రూరత్వానికి క్రూరత్వం గుణపాఠం. అత్యంత నిర్లక్ష్య రకమైన గుడ్డి మారణహోమం. అయితే దీని గురించి ఫిర్యాదు చేయడం అన్యాయం అవుతుంది. మార్కో లోతు కోసం ప్రయత్నించడు. లేదా అది ఉన్నత కళ అని చెప్పుకోడు. కానీ ఈ సినిమాలో కథ చెప్పడంలో లోపాలను ఎత్తి చూపడం న్యాయమైన చర్య అవుతుందని ఆర్జీవీ అన్నారు.దర్శకరచయిత హనీఫ్ అదేని 'మార్కో' కోసం అత్యంత హాస్యాస్పదమైన సృజనాత్మక నిర్ణయం తీసుకున్నారు. కథానాయకుడిని ప్రేక్షకుల కంటే ఒకటి కాదు, మూడు అడుగులు వెనుక ఉంచడం. ఇది షో మొత్తం ప్రేక్షకుల హృదయాలను దోచుకుంటుంది. ఉదాహరణకు, విక్టర్ అనే అమాయక అంధుడు – అతను మార్కో సోదరుడు – ఒక హత్యను చూసి సాక్ష్యమిచ్చినందుకు హత్యకు గురవుతాడు. దోషులు ఎవరో మనకు వెంటనే తెలుస్తుంది. ఇది సరిపోనట్లుగా, వారు విక్టర్‌ను ఎందుకు చంపారో కూడా మనకు వివరణలు ఇస్తారు. మార్కో తన సోదరుడి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేసినప్పుడు, ప్రేక్షకులు అప్పటికే తెలిసిన వ్యక్తులను గుర్తించడానికి ప్రయత్నిస్తూ అతడి సర్కిల్‌లలో తిరుగుతారు. విలన్ రింగ్‌లీడర్ తన కుమారులలో ఒకరిని మార్కో బృందంలో చేర్చినప్పుడు, అతని దర్యాప్తును పక్కదారి పట్టించేలా విషయాలు మారతాయి. అది బాగా వర్కవుటైంది. ప్రశాంత్ నీల్ ప్లేబుక్ టెక్నిక్స్ ని మార్కో కోసం ఉపయోగించుకున్నారని ఆర్జీవీ అన్నారు. సహాయక పాత్ర ద్వారా ప్రధాన పాత్రను హైప్ చేసే టెక్నిక్ ని మార్కో కోసం ఉపయోగించుకున్నారని ఆర్జీవీ విశ్లేషించారు.


# ఆ మూడు రోజులు నాకు నేనే తోడు

తోడు లేని ఒంటరి జీవితంలో ఆవేదన గురించి సమంత రూత్ ప్రభు నిజాయితీగా మాట్లాడుతుంది. ఒంటరితనం అలవాటైపోయిన వ్యాపకం ఇప్పుడు. ఇలాంటి సమయంలో తమిళనాడు కోయంబత్తూరులోని ఇషా ఫౌండేషన్ లో ధ్యానం, యోగ సాధనతో కొంత ఉపశమనం పొందింది సామ్. సద్గురు వద్ద సాధన చేస్తున్న ఫోటోలు, వీడియోలు కూడా ఇంతకుముందు సోషల్ మీడియాల్లో వైరల్ అయ్యాయి. అంతే కాదు ఆధ్యాత్మికత అంటే అనవసరమైన డిస్ట్రబెన్స్ లేకుండా గడపడం. సమంత గురువు సన్నిధానంలో మూడు రోజులు మౌనంగా ఉంది. "ఫోన్ లేదు.. కమ్యూనికేషన్ లేదు.. నాకు నేను మాత్రమే తోడుగా ఉన్నాను" అని కూడా సమంత వెల్లడించింది. ఏదో ఒక కారణంతో ఒంటరిగా ఉండటం భయానకమైన విషయం. నేను మళ్ళీ దీని నుంచి బయటపడతానా? అంటే.. మిలియన్ సార్లు .. మొబైల్ లేకుండా ఒంటరిగా ప్రయత్నించమని నేను సిఫార్సు చేస్తాను.. లక్షల సార్లు చెబుతాను" అని సమంత అంది. ఒంటరితనం భయపెట్టేదిగా ఉంటుందని కూడా సమంత అంగీకరించింది. మళ్లీ మళ్లీ దీనిని ఇష్టంగా ఎదుర్కొంటానని అంది. సమంత అప్స్ అండ్ డౌన్స్ గురించి.. తన శారీరక, మానసిక ఆరోగ్యం గురించి సోషల్ మీడియాలో అభిమానులతో షేర్ చేసుకోవడానికి ఎప్పుడూ వెనకాడదు. నాగచైతన్యతో ప్రేమ పెళ్లి, విడాకులు, ఆ తర్వాత ఆటో ఇమ్యూన్ వ్యాధి, మయోసిటిస్ తో సమస్యలు ఎన్ని ఉన్నా అన్నిటినీ ఎదుర్కొంది. తాను



ఒంటరిగా ప్రయాణాలు చేస్తున్నా.. మానసికంగా ధృఢంగా మారడానికి అవసరమైన మార్గాలను అన్వేషించింది. మయోసైటిస్ కి చికిత్స తర్వాత ఇప్పటికి చాలా వరకూ దీని నుంచి బయటపడింది. సమంత కెరీర్ మ్యాటర్‌కి వస్తే రాజ్ అండ్ డికె రూపొందిస్తున్న 'రక్త్ బ్రహ్మండ్'లో నటిస్తోంది. ఇది సమంత నటజీవితంలో మరో వైవిధ్యమైన పాత్ర అని టాక్ వినిపిస్తోంది. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సిరీస్ తో పాటు, తెలుగులో 'మా ఇంటి బంగారం' అనే చిత్రాన్ని సొంత బ్యానర్ లో ప్రారంభించింది.

# 'మజాకా' బ్యూటీ కోరికలు ఇలా ఉన్నాయ్!



తెలుగు హీరోయిన్ రీతు వర్మ గురించి పరిచయం అవసరం లేదు. సొగసరి ఇప్పటికే తెలుగు, తమిళ్ లో చాలా సినిమాలు చేసింది. 'ప్రేమ ఇష్క్ కాదల్' తో ఎంట్రీ ఇచ్చిన రీతూ చాలా తెలుగు సినిమాలు చేసింది. అటుపై కోలీవుడ్ లోనూ చాలా సినిమాల్లో నటించింది. కానీ రీతూకు ఇంకా టాలీవుడ్ లో రావాల్సినంత గుర్తింపు రాలేదు. ఖాళీ లేకుండా సినిమాలైతే చేస్తుంది గానీ ఫేమస్ కాలేకపోతుంది. ప్రస్తుతం తెలుగులో 'మజాకా' చిత్రంలో నటిస్తోంది. ఇందులో యంగ్ హీరో సందీప్ కిషన్ కి జోడీగా నటిస్తుంది. సినిమాలో అమ్మడు కాస్త రొమాంటిక్ గానూ కనిపించనుందని ప్రచారంలో ఉంది. హీరోతో లిప్ లాక్ లు వేసినట్లు వినిపిస్తుంది. అయితే తాను పోషించాలనుకుంటోన్న పాత్రలు, డ్రీమ్ రోల్స్ ఇంకా అలాగే మిగిలిపోయాయని ప్రచారంలో భాగంగా రివీల్ చేసింది. 'నా సినీ ప్రయణాం పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకంటే నేను నటి అవ్వాలని ఎప్పుడూ అనుకోలేదు. ఇప్పుడు అనుభవిస్తోన్న జీతితమంతా నేను అనుకోకుండా సినిమాల్లోకి రావడంతోనే సాధ్యమైంది. ఆ రకంగా నేను అదృష్టవంతురాలినే. నటిగా చాలా సినిమాల్లో భాగమయ్యాను. వాటిలో గుర్తుంచుకునే కొన్ని పాత్రలున్నాయి. కానీ నాకంటూ కొన్ని డ్రీమ్ రోల్స్ ఉన్నాయి. యాక్షన్ ప్రాధన్యమున్న చిత్రాలు చేయాలని ఉంది. అలాగే పీరియాడిక్ చిత్రాలు..యువరాణి పాత్రల్లో నటించాలన్నది ఎప్పటి నుంచో ఉన్న కోరిక. 'మజాకా'తో కామెడీ సినిమా . అయితే ఆ మల్టీస్టారర్ వివరాలు మాత్రం రీతూ రివీల్ చేయలేదు. అలాగే 'శ్రీకారం' ఫేం కిషోర్ దర్శకత్వంలో ఓ వెబ్ సిరీస్ కూడా చేస్తున్నట్లు రివీల్ చేసింది.

# 'అనగనగా ఒక రాజు' ఎప్పుడు వస్తున్నాడంటే?

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లిస్ట్ లో నవీన్ పోలిశెట్టి పేరు కచ్చితంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఆయన కామెడీ టైమింగ్ కు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా ఆయన ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. కానీ స్క్రీన్ పై కనిపించి లాంగ్ గ్యాప్ వచ్చిన విషయం తెలిసిందే. చివరగా అనుష్క హీరోయిన్ గా యాక్ట్ చేసిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు నవీన్ పోలిశెట్టి. ఆ సినిమాతో మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు అనగనగా ఒక రాజుతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో మూవీ కోసం అంతా వెయిట్ చేస్తున్నారు వాస్తవానికి.. అనగనగా ఒక రాజు మూవీ అనౌన్స్మెంట్ వచ్చి చాలా కాలం అయింది. ఆ తర్వాత షూటింగ్ స్టార్ట్ అయ్యాక మూవీ ఆపేసినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఇటీవల సినిమాను మళ్లీ స్టార్ట్ చేసినట్లు నిర్మాత నాగవంశీ ప్రకటించారు. నవీన్.. ఆ మధ్య ప్రమాదానికి గురై కోలుకుని మళ్లీ సెట్స్ లోకి అడుగుపెట్టారు. ¯ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు



# వార్2కు వాయిదా తప్పదా?

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ బాలీవుడ్ లో చేస్తున్న సినిమా వార్2. హృతిక్ రోషన్ తో కలిసి చేస్తున్న సినిమా కావడంతో వార్2పై మంచి అంచనాలున్నాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ స్పై థ్రిల్లర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ లో రూపొందుతున్న వార్2 ను ఆగస్ట్ 15న రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ఎప్పుడో అనౌన్స్ చేశారు. అయితే బాలీవుడ్ మీడియా వర్గాల సమాచారం ప్రకారం వార్2 ముందు చెప్పిన డేట్ కు రావడం లేదని తెలుస్తోంది. దానికి కారణం ఇంకా షూటింగ్ చాలా వరకు పెండింగ్ ఉండటమే అంటున్నారు. రిలీజ్ కు ఇంకా ఐదు నెలల టైమ్ ఉన్నప్పటికీ, అవుట్‌డోర్ షెడ్యూల్ ఇంకా చాలా ఉందట. దాన్ని పూర్తి చేయడంతో పాటూ కొన్ని సీన్స్ ను విదేశాల్లో షూట్ చేయాల్సి ఉందట. ంశ్రీబనీ ఖీవజీట – 'మజాకా' బ్యూటీ కోరికలు ఇలా ఉన్నాయ్! వీటన్నింటికీ చాలానే టైమ్ పడుతుంది కాబట్టి వార్2 ను వాయిదా వేయాలని చూస్తున్నారట మేకర్స్. ఈ విషయంలో ఇంకా ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు కానీ వార్2 పోస్ట్ పోన్ విషయం మాత్రం బాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఇదిలా ఉంటే ఒకవేళ వార్2 నిజంగా వాయిదా పడితే ఆ డేట్ ను వాడుకోవడానికి పలు సినిమాలు రెడీగా ఉన్నాయి. ఆమీర్ ఖాన్ సొంత బ్యానర్ లో తెరకెక్కుతున్న లాహోర్ 1947ని అదే డేట్ కు తీసుకురావాలని చూస్తున్నారట. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ వీలైనంత త్వరగా వార్2 షూటింగ్ ను ఫినిష్ చేసుకుని ఫ్రీ అయిపోవాలని చూస్తున్నాడు. మార్చి నుంచి నీల్ సినిమా సెట్స్ లో జాయిన్ కానున్న తారక్, ఆ సినిమా తర్వాత దేవర2ను చేయనున్నాడు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**